జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 27, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# తీన్మార్ మల్లన్న.. ఏక్మార్ కొడతారా?

- గతంలో టీఆర్ఎస్ అభ్యర్థికి చెమటలు పట్టించిన మల్లన్న
- ఆ తర్వాత బీజేపీ.. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్‌లో
- అప్పుడు రేవంత్, ఇతర రెడ్డి నేతలపై విమర్శలు
- ఇప్పుడు ఆ పాత వీడియోలతో బీఆర్ఎస్ మైండ్‌గేమ్
- అప్పట్లో ఒంటరి సైనికుడన్న సానుభూతి
- అందుకే పార్టీ లేకపోయినా దన్నుగా నిలిచిన పట్టభద్రులు
- ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి ముద్ర
- ఆ మూడు జిల్లాల కాంగ్రెస్ నేతలు సహకరిస్తారా?
- రెడ్డి వర్గం సహకరిస్తుందా?
- ఏకపక్ష ఎంపికపై సీనియర్ల అసంతృప్తి
- ఐదోసారి గెలుపుపై బీఆర్ఎస్ గురి
- గెలవకపోతే క్యాడర్ జారిపోవడం ఖాయం
- బీజేపీ ప్రభావం ఎంత?
- పట్టభద్రులలో కాంగ్రెస్ పలుకుబడి ఎంత?
- రేవంత్‌రెడ్డి ప్రతిభకు పట్టభద్రుల పరీక్ష

(మార్తి సుబ్రహ్మణ్యం)



యూట్యూబర్‌గా తెలుగు ప్రజలకు.. ప్రధానంగా తెలంగాణ ప్రజలకు సుపరిచితుడైన తీన్మార్ మల్లన్న ఈసారైనా ఎన్నికల్లో ఏక్‌మార్ కొడతారా? అప్పటి సానుభూతి ఇంకా కొనసాగుతోందా? అసలు మల్లన్నకు కాంగ్రెస్ సీనియర్లు చేయి అందిస్తారా? చేయిస్తారా? ప్రధానంగా ఆయన గతంలో రెడ్లకు వ్యతిరేకంగా బీసీల తరఫున చేసిన పోరాటం ఫలితంగా, ఇప్పుడు రెడ్లు

మిగతా.. 2లో




## ఇకపై ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ లేనట్లే!

హైదరాబాద్, మహానాడు:
ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ గడువు జూన్ 2వ తారీఖున ముగియనుంది. దీంతో హైదరాబాద్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఆ రాష్ట్రానికి మార్చుతున్నారు. గతేడాది ముఖ్యమంత్రి జగన్ అన్ని భవనాలను తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలని, కార్యాలయాలను ఆంధ్రప్రదేశ్‌కి తరలించాలని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ (GAD)కు ఆదేశాలు జారీ చేశారు.




## ఇవిగో మీ భూదందా ఆధారాలు...

- సీబీఐ, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించండి
- ఆరోపణలు రుజువు చేయలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధం
- జవహర్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన పీతల మూర్తి
- మూడుసార్లు రహస్యంగా విశాఖకు ఎందుకొచ్చారు?
- మీ కుమారుడి నేతృత్వంలో అగ్రిమెంట్లు కుదుర్చుకోలేదా?
- రైతులకు ఫ్రీ హెూల్డ్ సర్టిఫికెట్లు ఇచ్చింది నిజం కాదా?
- వాటికి సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిపివేయగలరా?
- మీడియా ముందు కలెక్టర్ ఇచ్చిన ఆధారాలతో వెల్లడి

విశాఖపట్నం,మహానాడు:
సీఎస్ జవహర్‌రెడ్డిపై భూ దందా ఆరోపణలు చేసిన జనసేన కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్ ఆదివారం అందుకు సంబంధించిన ఆధారాలు మీడియా ముందు బయటపెట్టారు. ఉత్తరాంధ్రలో తనకు, తన కుటుంబసభ్యులకు భూములు లేవని సీఎస్ జవహర్‌రెడ్డి చెబుతున్నారని, ఆయనకు భోగాపురం, పూసపాటిరేగలో భూములు ఉన్నాయని తెలిపారు. అందుకు సంబంధించి కలెక్టర్ ఇచ్చిన ఆధారాలను బయటపెట్టారు. తన దగ్గర ఇంకా పూర్తి ఆధారాలున్నాయని, పేద రైతుల అసైన్డ్ భూములను వైసీపీ

మిగతా.. 2లో



## పాపం.. ఏబీవీ!

- ఏబీవీ రిటైర్మెంట్‌కు ఇంకా 4 రోజులే సమయం
- ఏబీ వెంకటేశ్వరరావు పోస్టింగ్‌పై ఉత్కంఠ

(అన్వేష్)

సీనియర్ ఐపీఎస్ ఏబీవీ రిటైర్మెంట్ కు ఇంకా 4 రోజులే సమయం ఉంది. పోస్టింగ్‌లో ఉండి రిటైర్మెంట్ తీసుకోవాలన్న పట్టుదలతో సీనియర్ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు పోరాడుతున్నారు. ఏబీవీ సస్పెన్షన్ రద్దు చేస్తూ ఈ నెల 8న క్యాట్ తీర్పు ఇచ్చింది. క్యాట్ తీర్పు తర్వాత కూడా ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వలేదు. క్యాట్ తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు వెళ్ళింది. కోర్టులో 4 రోజుల క్రితం ఇరు వర్గాల వాదనలు పూర్తయ్యాయి. తీర్పును రిజర్వ్ చేసిన ద్విసభ్య ధర్మాసనం. ప్రభుత్వ తదుపరి చర్యలపై సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతుంది. ఏబీవీకి పోస్టింగ్‌పై పౌరసమాజం నుంచి భారీ మద్దతు కనిపిస్తుంది.

మరి హైకోర్టు రిజర్వు చేసిన తీర్పును ఎప్పుడు ఇస్తుంది? ఆయన రిటైర్మెంట్‌కు ఒక రోజు ముందా? లేక అదే రోజు ఇచ్చి, సాయంత్రానికి రిటైరయ్యే అవకాశం ఇస్తుందా? ఇదీ ఇప్పుడు సోషల్‌మీడియాలో హాట్ టాపిక్. నిజానికిది ఏ అధికారికీ రాకూడదని ఇబ్బంది. ఒక వ్యక్తిపై రాజ్యం కక్ష సాధించాలనుకుంటే ఎంత కఠినంగా వ్యవహరిస్తుందనడానికి ఇదో నిదర్శనం. ప్రజాస్వామ్యదేశంలో ఒక సీనియర్ ఐపిఎస్ అధికారికే సత్వర న్యాయం జరగకుండా.. ఏళ్ల తరబడి ఒక కేసు


మిగతా.. 2లో

## మాతృభాషలో జడ్జిగా జయబాడిగ ప్రమాణస్వీకారం

- తెలుగురాష్ట్రాల నుంచి పెద్దఎత్తున అభినందనలు
- తెలుగువారు గర్వపడేలా చేసిందంటూ చిరు వ్యాఖ్య

అమరావతి, మహానాడు:
కాలిఫోర్నియా జడ్జిగా నియమితురాల్కెన తెలుగు మహిళ జయ బాడిగ జడ్జిగా తెలుగుల ప్రమాణస్వీకారం చేసి తెలుగువారి ఖ్యాతిని పెంచారు. జయ బాడిగకు విజయవాడ మూలాలున్నాయి. ఇటీవల కాలిఫోర్నియాలోని శాక్రమెంటో కౌంటీ సుపీరియర్ జడ్జిగా ఆమె నియమితురాలయ్యారు. కాలిఫోర్నియా జడ్జిగా బాధ్యత లు చేపట్టిన తొలి తెలుగు సంతతి మహిళగా నిలిచారు. తాజాగా ఆమె పదవీ ప్రమాణం స్వీకారం తెలుగులో చేయడంతో రెండు రాష్ట్రాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**చిరంజీవి అభినందనలు :** జయ బాడిగ పదవీ ప్రమాణం వీడియోను టాలీవుడ్ మెగా స్టార్ చిరంజీవి సోషల్



మీడియాలో పంచుకుంటూ అభినందనలు తెలిపారు. కాలిఫోర్నియాలో తొలి తెలు గు మహిళా న్యాయమూర్తిగా నియమితురాల్కెన జయ బాడిగ గారికి హృదయ పూర్వక అభినందనలు. ఆమె తన మూలాలను మర్చిపోకుండా, తెలుగు సంస్కృతిని, ఉపనిషత్తులను

మిగతా.. 2లో

## రేవ్ పార్టీ కేసులో మంత్రి కాకాణి అనుచరుడు పూర్ణారెడ్డి అరెస్ట్

- పార్టీ ఏర్పాటులో మంత్రి కాకాణి అనుచరుడికి ముఖ్యపాత్రగా గుర్తింపు
- వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అనుచరు డు అరుణ్ కుమార్ సెల్ ఫోన్ ఆధారంగా దర్యాప్తు
- కేసు దర్యాప్తును వేగవంతం చేసిన బెంగళూరు పోలీసులు
- మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారణ

బెంగళూరు,మహానాడు:
తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న బెంగళూరు రేవ్ పార్టీ కేసు దర్యాప్తును స్థానిక పోలీసులు వేగవంతం



చేశారు. ఈ కేసును సీసీబీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రధాన నిందితుడు వాసుతో పాటు మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరిలో ఏపీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, అన్నమయ్య

మిగతా.. 2లో

### ఆర్వో సీల్ లేకున్నా పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటు




6లో

### రైతులకు చట్టబద్ధంగా మద్దతు ధర

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



4లో

### మహేశ్వర్‌రెడ్డి, కేటీఆర్‌కు ఉత్తమ్ హెచ్చరిక



2లో

### చంబల్ లోయకంటే వెయ్యి రెట్లు ఎక్కువగా మాచర్లలో దారుణాలు

- వర్ల రామయ్య



5లో

### జవహర్‌రెడ్డి 'చీప్ సెక్రటరీ'



6లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 27, మే 2024

# తీన్మార్ మల్లన్న.. ఏక్మార్ కొడతారా?

(మొదటిపేజీ తరువాయి..)

మల్లన్నకు సహకరిస్తారా? అసెంబ్లీలో విజయం తర్వాత సీఎం రేవంత్‌రెడ్డికి పట్టభద్రులు పెట్టనున్న తొలి పరీక్షలో ఆయన పాసయి, పట్టు కొనసాగిస్తారా? ఐదోసారి గెలుపుపై కన్నేసిన కారు గెలవకపోతే క్యాడర్ కారు దిగే ప్రమాదం ఉందా? ఈ ఎన్నికల్లో కమలం ఖాతా తెరుస్తుందా?.. ఇవీ నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై నడుస్తున్న హాట్ టాపిక్.

రేవంత్ సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం, కాంగ్రెస్ పార్టీకి పరీక్షగా మారింది. సాధారణ ఎన్నికల్లో సామాన్యుల దన్నుతో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ.. ఈ ఎన్నికల్లో విద్యావంతులును మెప్పిస్తుందా? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఇదే నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు విజయపతాకం ఎగరవేసిన బీఆర్ఎస్.. ఐదోసారి జండా ఎగరేసేందుకు పోరాడుతోంది. ఆ మేరకు ఆ పార్టీ



బలమైన అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఇక మీడియా ద్వారా.. ప్రజలకు తెలిసిన ప్రేమేందర్‌రెడ్డిని బరిలోకి దించిన బీజేపీ, తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది.

దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బిట్స్ పిలానీలో చదివిన రాకేష్‌రెడ్డి గోల్డ్‌మెడలిస్ట్. అమెరికాలో అధిక వేతనం వచ్చే ఉద్యోగాన్ని వదిలి, రాజకీయాల్లోకి వచ్చిన యువకుడు. పూర్వాశ్రమంలో ఏబీవీపీ నాయకుడు. బీఆర్ఎస్ ఇప్పుడు ఇదే ప్రచారం చేస్తోంది. మరి మల్లన్న ఏం చదివారన్న ప్రచారాన్ని క్షేత్రస్థాయికి చేర్చింది. స్వయంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం.. "బిట్స్ పిలానీ కావాలా? పల్లీబఠానీ కావాలా?" అన్న ఆసక్తికరమైన నినాదానికి తెరలేపి, విద్యావంతులలో కొత్త ఆలోచనకు బీజం వేశారు.

కాగా ఇటీవల బీఆర్ఎస్ సోషల్‌మీడియా సైన్యం చేస్తున్న ప్రచారంపై చర్చ జరుగుతోంది. ఎంబీఏ పరీక్షల్లో కాపీ కొడుతూ పట్టుబడి బార్ అయిన వ్యక్తికి ఎలా ఓటు వేస్తారన్న చర్చతోపాటు.. "పరీక్షలో పట్టుబడ్డ అభ్యర్థి కావాలా? బిట్స్‌పిలానీ గోల్డ్‌మెడలిస్టు కావాలా? విద్యావంతులే తేల్చుకోవాల"న్న పిలుపుతో, బీఆర్ఎస్ సోషల్‌మీడియా సైన్యం ప్రచారాన్ని పదునెక్కిస్తోంది. అయితే తనపై సోషల్‌మీడియాలో చేస్తున్న దుష్ప్రచారంపై మల్లన్న.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జదీష్‌రెడ్డి పీఏపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అది వేరే విషయం.

దానితోపాటు గతంలో మల్లన్న తన యూట్యూబ్ చానెల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్, దామోదర్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరామ్‌పై చేసిన విమర్శల వీడియోలను, బీఆర్ఎస్ సోషల్‌మీడియా సైన్యం జనక్షేత్రంలోకి వ దలడం ఆసక్తికరంగా మారింది.

అయితే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించకపోతే, క్యాడర్ జారిపోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాకేష్‌రెడ్డి విజయం కోసం ఆ పార్టీ ప్రతి 30 మంది ఓటర్లకు ఒకరిని ఇన్చార్జిగా నియమించింది. వారంతా ఎక్కడున్నా స్వయంగా కలిసే ప్రణాళిక రూపొందించింది. స్వయంగా కేటీఆర్ ఈ ఎన్నికను సవాలుగా తీసుకున్నారు. మల్లన్నను ఓడించాలన్న పట్టుదలతో ఉన్నారు. అంతా బాగానే ఉన్నప్పటికీ.. ఒకవేళ రాకేష్‌రెడ్డి ఓడిపోతే, బీఆర్ఎస్ నుంచి వలసలు ప్రారంభం అవుతాయన్న చర్చ కూడా వినిపిస్తోంది.

యూట్యూబర్‌గా జనాలకు సుపరిచితమైన తీన్మార్ మల్లన్న, గత ఎన్నికల్లోనే విజయం అంచులదాకా వెళ్లారు. అప్పుడు ఆయన ఒంటరి సేనాని. తన యూట్యూబ్ చానెలే అండ. అయినా సరే అధికార టీఆర్ఎస్ అభ్యర్థి రాజేశ్వర్‌రెడ్డిని ఢీకొని, చెమటలు పట్టించారు. ఆ ఎన్నికల్లో టీఆర్ఎస్ మల్లన్న వ్యవహారశైలిని ప్రజల్లోకి తీసుకువెళ్లింది. ఆ తర్వాత ఆయన బీజేపీలో చేరారు. కానీ అక్కడ ఎక్కువకాలం ఉండలేకపోయారు. తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్నందున.. గతంలో ఆయనకు ఓటేసిన వారిలో ఎంతమంది మొగ్గుచూపుతారో చూడాలి.

తొలుత మేడ్చల్ ఎమ్మెల్యే సీటు ఆశించి, రేవంత్ వద్ద కొన్ని షరతులు విధించారన్న ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత భువనగిరి కాంగ్రెస్ ఎంపీ సీటు ఆశించిన తీన్మార్ కృషి ఫలించలేదు. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క తదితరుల సహకారంతో ఎమ్మెల్సీ సీటు సాధించారు. మంత్రి పొంగులేటి ఆయనకు దన్నుగా ఉన్నారన్నది పార్టీ వర్గాల వ్యాఖ్య.

అయితే అంతమంది సీనియర్ల దన్నుతో సీటు తెచ్చుకున్న మల్లన్నకు.. నల్లగొండ-వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్లు పెద్దగా సహకరించడం లేదన్నది, ఇప్పుడు పార్టీలో జరుగుతున్న చర్చ. రెండు జిల్లాలను శాసిస్తున్న రెడ్డి సామాజికవర్గం, మల్లన్నపై ఆగ్రహంతో ఉండటమే దానికి కారణమన్నది పార్టీ నేతల విశ్లేషణ. మల్లన్న గతంలో జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామో దర్‌రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్, ప్రొఫెసర్ కోదండరెడ్డిపై తన యూట్యూబ్ చానెల్‌లో చేసిన వ్యాఖ్యలే దానికి కారణమంటు న్నారు. రెడ్లకు వ్యతిరేకంగా బీసీల పక్షం వహించిన మల్లన్నకు, ఇప్పుడు రెడ్డి వర్గ నేతలెవరూ మనస్ఫూర్తిగా పనిచేయడం లేద న్నది ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతున్న చర్చ.

వైశ్యులపై గతంలో చేసిన వ్యాఖ్యలు కూడా ఆయనకు ప్రతికూలంగా మారాయంటున్నారు. అంటే రెడ్డి-వైశ్య-బ్రాహ్మణ-వెలమ వంటి అగ్రకులాలన్నీ మల్లన్నకు వ్యతిరేకంగానే ఉన్నట్లు, తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. అయితే గతంలో మల్లన్న తనపై వ్యతిరేక వ్యాఖ్యలు చేసినప్పటికీ, సీనియర్ నేత జానారెడ్డి పట్టించుకోకుండా పెద్ద మనసుతో ఆయన విజయం కోసం, ఇటీవల మంత్రి తుమ్మలతో కలసి సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి, సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి పార్టీ కోసం పనిచేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇటీవల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి-ఆయన భార్య పద్మావతి కూడా ఒకసారి సమావేశం నిర్వహించారు.

కానీ నల్లగొండ-వరంగల్ జిల్లాల్లో పట్టున్న రెడ్డివర్గ నేతలంతా, మొక్కుబడిగా పనిచేస్తున్నారన్న చర్చ జరుగుతోంది. దానికి తోడు మల్లన్న ఎంపికకు సంబంధించి, తమతో చర్చించకపోవడంపై సీనియర్లు అసంతృప్తితో ఉన్నారంటున్నారు. నల్లగొండ-వరంగల్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్లు, ప్రధానంగా రెడ్డి వర్గ నేతలు మల్లన్న ఎంపికపై అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం పార్టీ వర్గాల్లో జరుగుతోంది.

ఇటీవల మిర్యాలగూడ డివిజన్ పిఆర్‌టియు కార్యదర్శి ఒక అంతర్గత సమావేశంలో మల్లన్న గురించి చేసిన వ్యాఖ్యలు, సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దానితో ఆయనపై కేసు పెట్టిన వైనం, ఎక్కువ ఓటర్లున్న పిఆర్‌టియు టీచర్ల ఆగ్రహానికి గురయింది. తమకు చెబితే ఆ వీడియోను తొలగించేవారమని, అలా కాకుండా పోలీసు కేసు పెడితే తామెందుకు ఓట్లేస్తామని, ఇప్పుడు దానిని పిఆర్‌టియు ప్రతిష్ఠగా తీసుకుంది.

ఇదిలా ఉండగా, గతంలో ఏబీవీపీ నేతగా పనిచేసిన బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి ఏబీవీపీ కార్యకర్తలు అంతర్గతంగా పనిచేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి ఎలాగూ గెలిచే అవకాశం లేని వాతావరణం ఉన్నందున, తమ పూర్వ పరిషత్ నేత రాకేష్‌ను గెలిపించాలన్న భావన ఏబీవీపీ క్యాడర్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. బీజేపీ అభ్యర్థి ఎక్కువగా హైదరాబాద్‌లోనే ఉంటారన్న భావన కనిపిస్తోంది.

## మాతృభాషలో జడ్జిగా జయబాడిగ ప్రమాణస్వీకారం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రస్తావిస్తూ ఎంత ఆనందాన్ని పొందిందో చూసి థ్రిల్లయ్యాను. ఆమె నిజంగానే తెలుగు వారందరూ ఎంతో గర్వపడేలా చేసిందంటూ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరెందరో తన బాటలో నడిచేలా స్ఫూర్తినిస్తారని ఆకాంక్షిస్తున్నాను. ఆమె మా కుటుంబ మిత్రుడు బాడిగ రామకృష్ణ కుమార్తె కావడం వ్యక్తిగతంగానూ ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని చిరంజీవి ట్వీట్ చేశారు. కాగా బాడిగ రామకృష్ణ మచిలీపట్నం ఎంపీగా 2004 నుంచి 2009 వరకు పనిచేశారు.

## మహేశ్వర్‌రెడ్డి, కేటీఆర్‌కు ఉత్తమ్ హెచ్చరిక

- నోరుజాగ్రత్త... ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు
- అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు..ఒక్కటీ నిజం లేదు
- డిఫాల్ట్ మిల్లర్ల కోసమే వారిద్దరూ మాట్లాడుతున్నారు
- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొంటున్నాం
- సన్నబియ్యం ఒక్క గింజ కూడా కొనలేదు
- మిల్లర్లను కలవాల్సిన అవసరం లేదు

హైదరాబాద్, మహానాడు:

గాంధీభవన్‌లో ఆదివారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో కేటీఆర్, మహేశ్వర్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి ప్రభుత్వంపై అవాస్త వాలు ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేటీఆర్, మహేశ్వరరెడ్డి తెలిసీ తెలియకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, బాధ్యతారాహిత్యమైన ఆరోప ణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వారి విమర్శల్లో నయా పైసా నిజం లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పౌరసరఫరా శాఖలో రూ.58 వేల కోట్లు అప్పులు చేసిందని వివరించారు. సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌లో గత ప్రభుత్వం చేసిన అప్పులు రూ.11 వేల కోట్లని తెలిపారు. గత ప్రభుత్వం కంటే ముందే ధాన్యం కొనుగోలు మొదలుపెట్టామని, తడిచిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు ధరకు కొనాలని విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరలకు ధరకు కొన్న ఏకైక ప్రభుత్వం తమదేనని వ్యాఖ్యానించారు.

### సన్న బియ్యం ఒక్క గింజ కూడా కొనలేదు

మిల్లర్ల దగ్గర డబ్బులు తీసుకోవడం కాదు కదా..కనీసం వాళ్లని కలవలేదు. నాలాంటి నిజాయితీపరుడిపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరైంది కాదు. సన్నబియ్యం ఒక్క గింజ కూడా కొనలేదు. రూ.42లకు కిలో సన్నబియ్యం అమ్మితే ప్రభుత్వం వెంటనే కొంటుంది. టెండర్‌లో ఉన్న కండిషన్స్‌కు ఒప్పుకుంటే ఎంత ధాన్యం అమ్మినా ప్రభుత్వం



కొంటుంది. మిల్లర్లపై ఇంత కఠినంగా ఉన్న ప్రభుత్వం మాదే. మిల్లర్లలో తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. డిఫాల్టర్ రైస్‌మి ల్లర్ల కోసమే బీఆర్ఎస్, బీజేపీ మాట్లాడుతోంది.

మిల్లర్లపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని విమర్శిస్తున్న వాళ్లే మిల్లర్లను ఇబ్బందులు పెడుతున్నారని అంటు న్నారు.

### డబ్బు పంపి పదవి కొనుక్కున్నావ్..

ఢిల్లీకి డబ్బులు పంపి ఫ్లోర్ లీడర్ పదవి కొనుక్కున్నారు. బయట ధాన్యం గురించి మాట్లాడి...లోపల భూముల విషయం మాట్లాడే సంస్కారం మాది కాదు. మహే శ్వరరెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నాడు. కిషన్‌రెడ్డిని ఓవర్ టేక్ చేయాలని ఆయన భావిస్తున్నారు. పార్టీలో ఓవర్ స్పీడ్‌గా పోవాలని అనుకుంటు న్నాడు. సన్న ధాన్యానికి గత ప్రభుత్వంలో రూ.1700 వచ్చింది. ఇప్పుడు రూ. 2400 వస్తోంది. మిల్లర్లపై గత ప్రభుత్వం బాధ్యతాయుతంగా ప్రవ ర్తిస్తే ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు.

## కాసుల వేట..ప్రాణాలతో ఆట

- గుంటూరులో బరితెగించిన ప్రైవేటు ఆసుపత్రులు
- అవసరం లేకున్నా డెలివరీకి సిజేరియన్ ఆపరేషన్లు
- డీఎంహెచ్‌వో తనిఖీల్లో దారుణమైన వాస్తవాలు
- 99 ఆసుపత్రులలో కోట్ల రూపాయల దోపిడీ
- చర్యలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం

గుంటూరు, మహానాడు:

గుంటూరులో ప్రైవేటు ఆస్పత్రులు బరితెగించాయి. డబ్బులు కోసం కొందరు వైద్యులు వైద్యవృత్తికే చెడ్డ పేరు తెస్తున్నారు. అవసరం లేకున్నా ఆపరేషన్లు చేస్తున్నా రు. రోగుల నుంచి లక్షలకు లక్షలు వసూళ్లు చేస్తున్నారు. రోగుల ప్రాణాలకంటే డబ్బే పరమవధిగా భావిస్తున్నారు. ఇలా గుంటూరులో చాలా ఆస్పత్రుల్లో నిండు గర్భిణులను మోసం చేస్తున్నారు. సాధారణ డెలివరీ చేయకుండా డబ్బుల కోసం సిజేరియన్స్ చేస్తున్నారు. డీఎంహెచ్‌వో విజయలక్ష్మి తనిఖీల్లో దారుణమైన ఈ నిజా లు వెలుగులోకి వచ్చాయి. గుంటూరులో 99 ఆస్పత్రుల్లో అవసరం లేకున్నా సిజేరియన్లు చేశారు. ఒక్కో కాన్పుకు రూ.70 వేల నుంచి లక్షకు పైగా బిల్లులు వసూలు చేశారు. దీంతో ఆస్పత్రులపై చర్యలు తీసుకునేందుకు ఆమె సిద్ధమవుతున్నారు.



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన నందమూరి బాలకృష్ణ



జయజయహే తెలంగాణ గేయంపై కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణితో చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## పాపం.. ఏబీవీ!

(మొదటిపేజీ తరువాయి..)

నాన్చితే.. ఇక సామాన్యుల సంగతేమిటన్నది పౌరసమాజం సంధిస్తున్న ప్రశ్న.

హైకోర్టు, సుప్రీంకోర్టు, మధ్యలో క్యాట్ చుట్టూ కాళ్ల రిగేలా తిరిగారు. అన్నిచోట్లా తీర్పులు ఆయనకు అనుకూలంగానే వచ్చాయి. ఇన్ని సంవత్సరాలు ఆయనను సస్పెండ్ చేసి వికృతానందం పొందిన జగన్ సర్కారు.. ఏ ఒక్క కోర్టులోనూ ఆయనకు వ్యతిరేకంగా, చిన్న కాగితం ముక్కను కూడా సాక్ష్యంగాచూపలేకపోయింది. 'నేరం రుజువయ్యేవరకూ సస్పెండ్ చేసే విచక్షాధికారం ప్రభుత్వానికి ఉంద'న్న వాదనే పై నుంచి కింది కోర్టు వరకూ వినిపిం చింది. అన్ని చోట్లా అదే ఆవు కథ!

## రేవ్ పార్టీ కేసులో మంత్రి కాకాణి అనుచరుడు పూర్ణారెడ్డి అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి..)

జిల్లా రాయచోటి వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిల అనుచరులు కొందరు ఉన్న విషయం తెలిసిందే.

ఇప్పటికే పార్టీలో మంత్రి కాకాణి పేరు ఉన్న కారు స్టిక్కర్‌ను సీసీబీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని ఆధారంగా హైదరాబాద్ కు చెందిన పూర్ణారెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. రేవ్ పార్టీ ఏర్పాటులో ఆయనది ముఖ్య పాత్ర అని, ఆయన మంత్రి అనుచరుడేనని పోలీసులు ధ్రువీకరించారు. ఇప్పటికే అరెస్టయిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అనుచరుడు అరుణ్ కుమార్ సెల్‌ఫోన్ ఆధారంగా దర్యాప్తు సాగిస్తున్నామని వెల్లడించారు.

ఈ పార్టీలో పాల్గొన్న సినీ నటి హేమ సహా మొత్తం ఎనిమిది మందికి సీసీబీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మొత్తం 86 మంది డ్రగ్స్ తీసుకున్నట్టు వైద్య పరీక్షల్లో బయటపడిందని తెలిపారు. వీరిలో 59 మంది పురుషులు, 27 మంది మహిళలు ఉన్నట్టు తెలిపారు.

## ఇవిగో మీ భూదందా ఆధారాలు...

(మొదటిపేజీ తరువాయి..)

ప్రభుత్వం దోచుకుందని తెలిపారు. దీని కోసం ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం ఓ చట్టాన్ని తెచ్చింది. రైతులకు ఇచ్చిన భూములు వారి పేరునే ఉన్నాయా? అని ప్రశ్నించారు.

సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీఎస్‌ను డిమాండ్ చేశారు. సిట్టింగ్ జడ్జికి లేదా సీబీఐకి పూర్తి వివరాలు ఇస్తా. నా ఆరోపణలు రుజువు చేయలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రకటించారు.

### జవహర్‌రెడ్డి కుమారుడి నేతృత్వంలో అగ్రిమెంట్లు

సీఎస్ జవహర్‌రెడ్డి కుమారుడి నేతృత్వంలో పేదల అసైన్డ్ భూములు అగ్రిమెంట్లు చేసుకున్నారు. జీవో వచ్చాక ఆఘమేఘాలపై రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఈ నెల 9న అప్పన్న స్వామి దర్శనానికి సీఎస్ జవహర్‌రెడ్డి ఎందుకు రహస్యంగా వచ్చా రు? దర్శనం తర్వాత సీఎస్ ఎక్కడెక్కడకు వెళ్లారు? ఆయన వెంట ఎవరెవరు అధికారులు ఉన్నారు? రాష్ట్రంలో పెద్దఎత్తున ఎన్నికల ప్రక్రియ జరుగుతుంటే సీఎస్ భోగాపురం ఎందుకు వచ్చారు? విశాఖకు రహస్యంగా 3 సార్లు ఎందుకు వచ్చా రు? ఆనందపురం, భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో అగ్రిమెంట్లు కుదుర్చుకుని రైతులకు ఫ్రీ హెూల్డ్ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఉత్తరాంధ్రలో సీఎస్ జవహర్ రెడ్డి భూములకు సంబంధించి నా వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయి. ఫ్రీహెూల్డ్ సర్టిఫికెట్లు ఇచ్చిన రైతుల వద్ద భూమి ఉందా? ఫ్రీ హెూల్డ్ సర్టిఫికెట్లు ఇచ్చిన భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్లు జవహర్‌రెడ్డి నిలిపేయగలరా? నేను చేస్తున్న ఆరోపణలపై ఆయన సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 27, మే 2024

# ప్రవీణ్‌కుమార్ మానసిక పరిస్థితి బాగోలేదు

- కేసీఆర్ చేతిలో పావుగా మారి ఏదేదో మాట్లాడుతున్నారు
- జూన్ 4 తర్వాత ఆయనకు సమాధానం చెబుతాం
- పరిటాల హత్య జరిగితే ఎస్పీగా మీపై చర్య తీసుకున్నారా?
- శ్రీధర్‌రెడ్డి హత్య కేసులో జూపల్లిపై వ్యాఖ్యలను ఖండిస్తున్నాం
- విచారణ జరుగుతోంది..బాధ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది
- బుల్డోజర్ల పద్ధతికి కాంగ్రెస్ వ్యతిరేకం.. ఆయన వ్యాఖ్యలు విడ్డూరం
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి హితవు

హైదరాబాద్, మహానాడు:

టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదివారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రి జూపల్లిపై బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలను ఖండిరచారు. మల్లు రవి మాట్లాడుతూ ప్రవీణ్‌కుమార్ కొల్లాపూర్‌ను కల్లోలిత ప్రాంతంగా ప్రకటించాలని, అక్కడి పోలీసు అధికారుల మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నారని, ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వాస్తవాలకు వ్యతిరేకంగా ఆయన వ్యాఖ్యలు చేశారన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. అలంపూర్‌లో మాత్రం బీఆర్ఎస్ నేత ఈవీఎం పగులగొట్టే ప్రయత్నం చేశారు. ఎస్పీగా ఉన్నప్పుడు పరిటాల రవి హత్య జరిగితే మీపై చర్యలు తీసుకున్నారా? అని ప్రశ్నించారు. శ్రీధర్‌రెడ్డి హత్యకు కారణాల మీద విచారణ జరుగుతోంది. బాధ్యుల మీద చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

### జూన్ 4 తర్వాత సమాధానం చెబుతాం

బుల్డోజర్ పెట్టి కొల్లాపూర్‌లో మంత్రి జూపల్లి ప్రజల ఆస్తులను స్వాధీనం చేసుకుం టున్నారు అని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నుంచి కార్యకర్త వరకు బుల్డోజర్ పద్ధతికి వ్యతిరేకం. ప్రవీణ్‌కుమార్ మానసిక పరిస్థితి బాగోలేదు. చట్టా న్ని చేతుల్లోకి తీసుకుని ఎన్‌కౌంటర్లు చేసిన ప్రవీణ్ కల్లోలిత ప్రాంతంగా కొల్లాపూర్ ను ప్రకటించాలని కోరడం విడ్డూరం. కేసీఆర్, కేటీఆర్ వేసిన వ్యూహాల్లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను పావుగా వాడుకున్నారు. ఆయన చేతిలో ఆట బొమ్మలా మారా రు. పదేళ్లలో కేసీఆర్ ఒక్కసారి అయినా ప్రతిపక్ష నేతలతో పరిపాలన గురించి చర్చించారా.. ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ చెప్పాలి. జూన్ 4 తర్వాత ప్రవీణ్‌కుమార్ కు పెద్ద సభ పెట్టి సరైన సమాధానం చెబుతాం. పోలీస్ వ్యవస్థను అవమాన పరిచే విధంగా ప్రవీణ్‌కుమార్




మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

### ఆర్ఎస్‌కు సవాల్ విసురుతున్నా...

ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రవీణ్ దొర కాళ్ల వద్ద ఆత్మగౌరవం పెట్టి బీఆర్ఎస్‌లో చేరాడు. ఆయనకు పాత వాసనలు పోవడం లేదు. నక్సల్కైట్లు ఉన్న ప్రాంతాల్లో గతంలో కల్లోల ప్రాంతాలు పెట్టేవారు. ఫాం హౌస్ నలుగురు అణిముత్యాలు అయిన దొంగలను పట్టుకుని మంచి వాళ్లు అని చెబుతున్నాడు. గత ప్రభు త్వంలో పోలీస్ వ్యవస్థను డిలింక్ అయింది. ఎస్సై, సీఐలు ఎమ్మెల్యేలకు అటాచ్ అయ్యారు. అప్పుడు పోలీసు వ్యవస్థను ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించలేదు. అచ్చంపేట కు రా..గువ్వల బాలరాజు చిట్టా ఇస్తా..ఒక్కటి కాదని నిరూపిస్తే రాజీనామా చేస్తా అని సవాల్ విసిరారు. పరిటాల రవిని పెంచి పోషించింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. నయీంతో గువ్వల బాలరాజుకు సంబంధాలు లేవని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. త్వరలో అన్నీ బయటకు తీస్తాం.. సీఎంకు గువ్వల బాలరాజు చిట్టా ఇస్తాం. గువ్వల బాలరాజు నీ అంతు చూస్తా అని నిన్ను బెదిరించిన విషయం మర్చిపోయావా? ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ క్యారెక్టర్ వందనుంచి పదికి పడిపోయింది. ఇకన్కెనా తెలుసుకుని మాట్లాడాలి. నయీమ్ కేసు మీద పూర్తి విచారణ చేపట్టాలి. ఎవరికైతే సంబంధాలు ఉన్నాయో వారి మీద చర్యలు తీసుకోవాలి. నయీమ్ డైరీలో గువ్వల బాలరాజు పేరు పక్కాగా ఉంటుంది. నయీం డైరీ బయటపెట్టాలని కోరారు.




# తాతయ్య శివనాథ్ విజయం కోసం మొక్కులు

- తిరుమలగిరి సన్నిధికి టీడీపీ శ్రేణుల పాదయాత్ర
- చంద్రబాబు సీఎం కావాలని పూజలు

జగయ్యపేట, మహానాడు:

టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేశినేని శివనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ జగ్గయ్య పేట పట్టణం 29వ వార్డు కౌన్సిలర్ కంచేటి గీతారా ణి, చిల్లకల్లు మాజీ వార్డు సభ్యురాలు నాయిని రజిని ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు జగ్గయ్యపేట పట్టణం నుంచి తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేశారు.

అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వారిని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అభినందించారు.

ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, తిరుగుమలగిరి దేవస్థాన మాజీ చైర్మన్ దర్శి విజయ నరసింహారావు, జగ్గయ్యపేట మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కారుపాటి దేవిడ్, సీనియర్ టీడీపీ నాయకులు కోటగిరి సుధాకర్, జనసేన పార్టీ నాయకులు ఈమని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్,మహానాడు:

**నూతనంగా నిర్మించిన గృహానికి సంబంధించి ఆస్తి పన్నును అంచనా వేయడానికి & ఇంటి సంఖ్యను కేటాయించడానికి పది వేల రూపాయలు లంచం తీసుకుంటున్న జిహెచ్ఎంసి ఎల్.బి. నగర్ సర్కిల్-4 టాక్స్ ఇన్‌స్పెక్టర్ ఎం. సాయి భార్గవ్‌ను వల పన్ని పట్టుకున్న ఏసిబి అధికారులు..**





# ఏ నిర్ణయాన్ని అయినా ప్రజలు విమర్శించొచ్చు: సుప్రీంకోర్టు

దిల్లీ, మహానాడు:

ప్రభుత్వ నిర్ణయాలను విమర్శించే హక్కు ప్రజలకు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) ప్రకారం ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయొచ్చని పేర్కొంది. వాట్సాప్ స్టేటస్‌లో జావెద్ అహ్మద్ అనే ప్రొఫెసర్ ఆర్టికల్ 370 రద్దును విమర్శించడంపై దాఖలైన కేసు విచారణలో ఈ వ్యాఖ్యలు చేసింది. జావెద్‌కు వ్యతిరేకంగా గతంలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును తోసిపుచ్చింది.



# పిన్నెల్లి సోదరులపై మరో కేసు నమోదు

మాచర్ల, మహానాడు:

పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సొంత ఊరు వెల్దుర్తి మండలం కండ్లకుంట గ్రామంలో పిన్నెల్లి సోదరుల బెదిరింపులపై టీడీపీ ఏజెంట్ నోముల మాణిక్యం ఆదివారం మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయటానికి వచ్చారు. అయితే తమ పరిధిలోని ఘటన కాదని తిరస్కరించారు. దీంతో బాధితుడు, టీడీపీ నాయకులు డీజీపీ కార్యాలయానికి వెళ్లగా జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించినట్లు సమాచారం. దీంతో పిన్నెల్లి సోదరులపై జీరో ఎఫ్ఐఆర్ కట్టేందుకు మంగళగిరి రూరల్ పోలీసులు సిద్ధమయ్యారు.

# పదవులపై శ్రద్ధ.. ప్రజలపై లేకపోవడం సిగ్గుచేటు

### సీఎస్‌పై పల్నాడు టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి ఫైర్

నరసరావుపేట, మహానాడు:

సీఎస్ జవహర్‌రెడ్డికి పదవులపై ఉన్న శ్రద్ధ..ప్రజలపై లేక పోవడం సిగ్గుచేటని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం జరిగిన అల్లర్ల నేపథ్యంలో కౌంటింగ్ తర్వాత కూడా జరగడా నికి అవకాశాలు ఉన్నాయని నిఘా వర్గాలు చెప్పినప్పటికీ తనకేమీ పట్టదు అన్న ట్టుగా రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఆ విషయాన్ని పక్కన పెట్టి కౌంటింగ్ ప్రక్రియ అనంతరం రాష్ట్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా చూడాలని సూచించారు.





# జూలై 20,21 తేదీల్లో కమ్మ గ్లోబల్ సమ్మిట్

### సమాజానికి కమ్మ వారి మేలును తెలియజేద్దాం

### కమ్మజన సేవాసమితి సమావేశంలో నిర్ణయం

గుంటూరు,మహానాడు:

కమ్మ వారు సమాజానికి ఎంత మేలు చేశారో బయట ప్రపంచానికి తెలియజేయాలని కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి కుసుమ కుమార్ సూచించారు. గుంటూరులోని కమ్మజన సేవా సమితి ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్వకాలం నుంచి కమ్మవారు సమాజం కోసం వేలాది ఎకరాల భూములను త్యాగం చేశారని గుర్తుచేశారు. నాగార్జునసాగర్ డామ్ నిర్మాణానికి 1953లో ముత్యాలరాజు 5000 ఎకరాలు ఇచ్చి అంకురార్పణ చేశారని తెలిపారు. పది మందికి ఉపయోగపడే పనులు చేయడంలో తమ సామాజికవర్గం వారు ఎప్పుడూ ముందుంటారన్నారు. ఆంధ్రప్ర దేశ్‌లో కంటే కమ్మవారు తమిళనాడు, కర్ణాటకలోనే ఎక్కువగా ఉన్నారని, వారంద రినీ సంప్రదించి జూలై 20, 21 తేదీల్లో హైదరాబాద్‌లోని హైటెక్స్ ప్రాంగణంలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని నిర్ణయించినట్లు వివరించారు.

# రాష్ట్రంలో తాలిబాన్ తరహా పాలన

- దళిత ఏజంట్ మాణిక్యరావుకు రక్షణ కల్పించండి
- బాధితుడితో కలిసి డీజీపీని కలిసిన వర్ల రామయ్య
- జీరో ఎఫ్ఐఆర్ నమోదుకు ఎస్పీకి డీజీపీ ఆదేశం

మంగళగిరి:

రాష్ట్రంలో తాలిబాన్ తరహా పాలన నడుస్తున్నదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఆందోళన వ్యక్తంచేశారు. మాచర్ల నియోజకవర్గం కళ్లకుంటకు చెందిన టిడిపి దళిత ఏజంటు మాణిక్యరావును వెంటబెట్టుకుని వర్ల రామయ్య ఆదివారం రాత్రి డీజీపీని కలిశారు. అనంతరం వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడుతూ...13వతేదీన ఎన్నికల రోజు కళ్లకుంటలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన తమ్ముడు వెంకట్రామిరెడ్డి కళ్లకుంటలో దళితుడైన టిడిపి పోలింగ్ ఏజంట్ మాణిక్యరావును పోలింగ్ అధికారులు, పోలీసుల ముందు ఇష్టారాజ్యంగా కొట్టారు.

దళితుడివి ఏజంటుగా నిలబడతావా అని ఎమ్మెల్యే తమ్ముడు వెంకట్రామిరెడ్డి దుర్భాషలాడుతూ రౌడీయిజం చేశారు. ఆ తర్వాత మాణిక్యరావు ఇంటికి వెళ్లి ఆయన భార్యను, ఇద్దరు కొడుకులను ఇష్టారాజ్యంగా కొట్టారు, కొడుకును పొత్తికడుపులో, భార్యను జుట్టుపట్టుకుని కొట్టారు. మనం ఏపిలో ఉన్నామా, ఆఫ్ఘనిస్థాన్ లో ఉన్నామా అర్థం కావడం లేదు. ట్రైనీ డిఎస్పీ జగదీష్ ఇక్కడ ఉంటే చంపేస్తారని మాణిక్యరావును పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు.

ఆ తర్వాత ఆయన భయపడి హైదరాబాద్ వెళ్లి చంద్రబాబు నంబర్ తెలుసుకుని రక్షణ కల్పించాలని కోరాడు. ఆయన ఆదేశాల మేరకు న్యాయవాదులతో కలసి మాణిక్యరావు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మంగళగిరిరూరల్ స్టేషన్ కు వెళ్లి ఎస్ఐని కోరితే మాచర్ల వెళ్లమన్నాడు, అక్కడకు వెళ్తే పరిస్థితులు లేవని చెప్పినా ఎస్ఐ విన్పించుకోలేదు. జీరో ఎఫ్ఐఆర్ పై ఎస్ఐకి అవగాహనలేదు, డిఎస్పీ, సిఐలకు ఫోన్ చేస్తే స్పందన లేదు. దీంతో డీజీపీని కలిస్తే జీరో ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని ఎస్పీని ఆదేశించారు.

కోటేశ్వరరావు మాచర్ల వెళ్లే పరిస్థితులు లేవు, అతను మాచర్ల వెళ్తే పిన్నెల్లి సోదరులు ముక్కలుముక్కలుగా నరికేస్తారు. మాణిక్యరావు అనే దళితుడైన పోలింగ్ ఏజంట్‌ను ఎమ్మెల్యే, ఆయన తమ్ముడు నేతృత్వంలో రౌడీగ్యాంగ్ పోలింగ్ బూత్‌లోకి వెళ్లి సిబ్బంది, అధికారుల ముందు కొట్టినా పట్టించుకునేనాథుడు లేదు. బాధితుడికి రక్షణ ఇవ్వలేని దుర్మార్గపు పరిపాలన




రాష్ట్రంలో నడుస్తోంది. మాణిక్యరావు, ఆయన కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలి, ఈ అరాచకపాలనకు మరికొద్ది రోజుల్లోనే తెరపడబోతుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య అన్నారు.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, మే 2024

# పీతలమూర్తి యాదవ్‌కు త్వరలో సిఎస్ లీగల్ నోటీస్

**అమరావతి,26 మే:**

విశాఖపట్నం జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డిపై రెండు రోజులుగా అసత్య, నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న నేపధ్యంలో త్వరలో కార్పొరేటర్ మూర్తి యాదవ్‌కు లీగల్ నోటీసు జారీ చేయనున్నారు.

శనివారం విశాఖపట్నంలో కార్పోరేటర్ మూర్తి యాదవ్ సిఎస్ జవహర్ రెడ్డి వారిపై చేసిన అసత్యమైన,నిరాధార ఆరోపణలు వాస్తవం కాదని ఇప్పటికే ఖండిస్తూ పత్రికా ముఖంగా స్టేట్మెంట్/రిజాయిండర్ ఇవ్వడమైనది.

అయినప్పటికీ కార్పొరేటర్ మూర్తి యాదవ్ మరొకసారి ఆదివారం విశాఖపట్నంలో మీడియా సమావేశం పెట్టి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వారిపై మరొక సారి అవే అసత్య,నిరాధారమైన ఆరోపణలను చేయడం తీవ్రంగా పరిగణించడమైనది.



మూర్తి యాదవ్ చేసిన ఆరోపణలకు సంబంధించి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు న్యాయ నిపుణులను సంప్రదించడం జరిగింది. త్వరలో కార్పొరేటర్ మూర్తి యాదవ్ కు లీగల్ నోటీసు జారీ చేయడం జరుగుతుంది.

# రైతులకు చట్టబద్ధంగా మద్దతు ధర

- దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో 30 లక్షల ఉద్యోగ ఖాళీలు
- మోడీ , అమిత్ షా ఆందోళనలో ఉన్నారు
- పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఫరీద్‌కోట్ :**

ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చట్టబద్ధంగా రైతులకు కనీస మద్దతు ధరను అందిస్తాం, రైతుల కష్టానికి తగిన ఫలితం రాబోయే రోజుల్లో దక్కనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని మొగ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో భట్టి విక్రమార్క పలు సమావేశంలో ప్రసంగించారు.

దేశంలో వరి, పత్తి, చెరకు రైతులకు మద్దతు ధర లభించడం లేదు నరేంద్ర మోడీ నల్ల చట్టాలు తెచ్చి వారి ధనాన్ని లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారు అని ఆరోపించారు. దేశంలోని నిరుద్యోగులకు అప్రెంటిషిప్ హక్కు కల్పిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొస్తామన్నారు. దేశంలోని పట్టభద్రులు, డిప్లమా చేసిన వారందరికీ ఈ హక్కు ఇవ్వబోతున్నామన్నారు. దేశంలోని పబ్లిక్ ప్రైవేటు సెక్టార్లలో సుమారు 30 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి.

ఆగస్టు 15 లోపు ఈ ఉద్యోగాలను ఇండియా కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తుంది, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలో ఆసుపత్రుల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం అన్నారు. ఒక ఏడాది కాలం పక్కగా తొలి ఉద్యోగం లభిస్తుంది. ఉచిత శిక్షణ అందుతుందన్నారు. కోట్లాదిమంది నిరుద్యోగులకు ఏడాదికి లక్ష రూపాయల నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు.

నెలకు రూ.8500 వేస్తాం, ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలకు లభిస్తున్న రోజువారి కూలీలు రూ. 250 నుంచి రూ. 400 కు పెంచుతాం, ఆశ అంగన్వాడి మహిళల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని వివరించారు. గత పది సంవత్సరాల కాలంలో మోడీ 25 మందికి సంబంధించిన రూ. 16 లక్షల కోట్ల అప్పులు మాఫీ చేశారు. ఆ విధంగా ఆయన 24 ఏళ్ల పాటు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు సరిపడా డబ్బులను వారికి ఇచ్చారు అని తెలిపారు.



బిజెపి ప్రభుత్వం 25 మందిని కుబేరుని చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాదిమంది దేశ ప్రజల్ని లక్షాధికారులని చేస్తుందని భరోసా ఇచ్చారు.

మోడీ, అమిత్ షా ఆందోళనలో ఉన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయమని మోడీ అడగడం లేదు. మటన్, మందిర్, మంగళసూత్రం, మైనార్టీతోలాంటి అంశాలనే ప్రధాని మాట్లాడుతున్నారు. కాంగ్రెస్‌ను చూసి బిజెపి భయపడుతుంది, అందుకే కాంగ్రెస్ నేతల్ని టార్గెట్ చేసి మోడీ విమర్శలు చేస్తున్నారని తెలిపారు.

ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల్లో ఎస్సీ, ఎస్టీలు ఎందరో చెప్పడం లేదు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రిజర్వేషన్ ప్రకారం పోస్టులు ఇస్తాం. మహిళలకు 50 శాతం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తాం అన్నారు.

# విశాఖలో కొత్తరకం స్కామ్

- అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, ఇతర రాష్ట్రాల నకిలీ అడ్రస్ ప్రూఫ్
- కేవలం 4 శాతం టాక్స్ జమ
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- త్రై స్టార్ మోటార్స్, వరుణ్ మోటార్స్, శివశంకర మోటార్స్ ఆథరైజేషన్ సస్పెండ్
- డీలర్ల ఆథరైజేషన్ సస్పెండ్
- బీహెచ్ సిరీస్ వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు

**విశాఖ:**

కార్ షోరూమ్‌లలో బీహెచ్ సిరీస్ రిజిస్ట్రేషన్ పేరుతో భారీ మోసం బయటపడింది. వాహన డీలర్లు ఈ స్కామ్‌కు పాల్పడ్డారు. సాధారణ వినియోగదారులు చెల్లించాల్సిన 17 శాతం లైఫ్ టాక్స్‌కు పక్క దారి మళ్లించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కొందరికి మాత్రమే అవకాశం ఉండే బీహెచ్ రిజిస్ట్రేషన్ మినహాయింపులను నొక్కేశారు. కేవలం 4 శాతం టాక్స్ జమ చేస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి కొందరు డీలర్లు గండి కొడుతున్నారు. విషయం తెలుసుకున్న రవాణా శాఖ అధికారులు విచారణ చేపట్టి చర్యలకు సిద్ధమయ్యారు.

నకిలీ పత్రాలతో వాహనాలను బీహెచ్ సిరీస్‌లో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించిన డీలర్ల ఆథరైజేషన్‌ను సస్పెండ్ చేశారు రవాణా శాఖ అధికారులు. మోసానికి పాల్పడుతున్న త్రై స్టార్ మోటార్స్, వరుణ్ మోటార్స్, శివశంకర మోటార్స్ ఆథరైజేషన్‌ను సస్పెండ్ చేశామని, మరో 16 మంది డీలర్లకు నోటీసులు ఇచ్చామని విశాఖ డీటీసీ రాజా రత్నం వివరించారు. అలా అక్రమంగా బీహెచ్ రిజిస్ట్రేషన్ చేయించిన వాహనాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి 17 శాతం లైఫ్ టాక్స్ కట్టిస్తున్నామన్నారు.

విశాఖపట్నంలో నివాసం ఉంటున్న వారికి అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో నివాసం ఉంటున్నట్లుగా, కేంద్ర ప్రభుత్వ, మల్టీనేషనల్ కంపెనీ ఉద్యోగులుగా తప్పుడు నివాస, ధృవీకరణ పత్రాలను సృష్టించి, తద్వారా వాహనాలను ఆ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించారు




కొందరు ప్రబుద్ధులు.

తమ సేల్స్‌ను పెంచుకోవడం కోసం కొంతమంది డీలర్లు చేసిన ఈ తప్పుడు భాగోతం విశాఖలో వెలుగు చూసింది. దీంతో తనిఖీలు చేపడుతున్న రవాణా శాఖా అధికారులు సంబంధిత వాహనాన్ని సీజు చేయడంతో పాటు సదరు వాహనానికి తాత్కాలిక రిజిస్ట్రేషన్ జారీ చేసినందుకు డీలరు గుర్తింపును సస్పెండ్ చేస్తున్నారు.

విశాఖపట్నంలో నివాసం ఉంటూ, ఇతర రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, ఇతర రాష్ట్రాల నకిలీ అడ్రస్ ప్రూఫ్ తో బీహెచ్ సిరీస్‌లో రిజిస్ట్రేషన్ పొందిన ప్రతి ఒక్క వాహనాన్ని సీజు చేయడంతో పాటు సంబంధిత వాహనాన్ని తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసిన డీలర్లు, వాహన యజమానుల పై ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించినందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# నేతలు ఈ గుడికి రావాలంటే భయపడతారు

### శ్రీ గోవిందరాజస్వామి ఆలయం..

తిరుపతి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తుల్లో కొందరు వెంకన్నకు పెద్దన్నగా చెప్పబడే శ్రీ గోవిందరాజస్వామిని ముందుగా దర్శించుకొంటారు. తమ్ముడి వివాహానికి కుబేరుడు అప్పుగా ఇచ్చిన ధనాన్ని కొలిచి కొలిచి అలసిపోయి తల కింద కుంచం పెట్టుకుని దిగువ తిరుపతిలో విశ్రాంతి తీసుకొంటున్నాడట.


శ్రీ గోవిందరాజ స్వామి గుడి తిరుపతి పరిసరాల్లోని గుడులన్నిటికంటే పెద్దది. ఇక గుడి రాజగోపురం అత్యంత ఆకర్షణీయంగా వుంది. సుదూర ప్రాంతం నుంచే కనిపిస్తుంది.

ఈ ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని నూతన పట్టణం ఏర్పడింది. అదే అభివృద్ధి చెందిన తిరుపతి మహానగరి. గోవిందరాజులు వెలసినారు కాబట్టి గోవిందరాజపట్టణం అనీ, రామానుజచార్యుల వారు ప్రతిష్ఠించారు కనుక రామానుజపురం అనీ పిలిచేవారు. కాలక్రమేణ తిరుపతిగా మారింది. తిరు అంటే తమిళంలో శ్రీ అని అర్థం. శ్రీపతి అంటే వేంకటేశ్వరస్వామి అని కూడా అర్థం.

ఆ ఆలయ ప్రాంగణంలో పార్థసారథి శ్రీకృష్ణుడు (వేణుగోపాలుడు), ఆండాళ్ తదితర దేవాలయాలు ఉన్నాయి. విజయనగర శైలిలో నిర్మితమైన ముఖ మండపాలు, కళ్యాణ మండపాలు అందులోని విశేష శిల్పసంపద అద్భుతంగా వుంది.

తిరుపతి పట్టణంలో అడుగు పెడుతూనే యాత్రీకులను ముఖ్యంగా ఆకర్షించేది గోవిందుని రాజగోపురమే. ఆలయ రాజగోపురాన్ని మట్టి అనంతరాజు క్రీ.శ. 1624లో నిర్మించారు.

శ్రీరామానుజాచార్యులు క్రీ.శ. 1129-30లో “ఎంబెరుమానార్’ బిరుదాంకితమై తిరుమలకు వచ్చాడు. శ్రీ గోవిందరాజు విగ్రహ ప్రతిష్ట 24-2-1130 జరిగిందనే దానికి శాసన ఆధారాలున్నాయి. రామానుజుని ఆదేశం



ప్రకారం శయనమూర్తి విగ్రహ నిర్మాణం జరిగేటప్పుడు అనుకోని విధంగా మూర్తి భిన్నమయింది. భంగమయిన శయిన మూర్తి గోవిందుని అసలు విగ్రహాన్ని నరసింహాతీర్థం (మంచినీళ్ళ గుంట) ఒడ్డులో వదలి, ముహూర్త సమయం దగ్గరపడడంతో సున్నం (సుద్దతో విగ్రహాన్ని నిర్మించి ప్రతిష్టించారు. అందుకే శ్రీగోవింద రాజ స్వామి ఆలయంలో స్వామి వారికి అభిషేకాలుండవు. కేవలం “తైలకాపు” సేవలు మాత్రమే చేస్తారు.

ఈనాడు మనం చూస్తున్న విగ్రహం నిజమైన మూల విరాట్ కాదు... శుద్ధతో చేసిన పెట్టుడు విగ్రహం. చిదంబరంలో ఉత్సవ విగ్రహంగా వుండిన గోవింద రాజ స్వామి వారి విగ్రహం ఇక్కడ మూల విరాట్టు అయింది. అప్పటిటి వరకు మూల విరాట్టయిన వరదరాజ స్వామి విగ్రహం ఉత్సవ విగ్రహం అయింది.

శ్రీ గోవిందరాజ స్వామి విగ్రహం ప్రతిష్ఠకు ముందే శ్రీ పార్థసారథి ఆలయం వుంది. ఇది ప్రధాన ఆలయం అనేదానికి కారణం మహా ద్వారానికి ఎదురుగా ఆలయం దక్షిణదిశలో శ్రీపార్థసారథి ఉత్తర దిశలో గోవిందుని ఆలయం వున్నాయి. శ్రీ అండాల్ అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక



సన్నిధామం ఉంది.

ఈ ఆలయానికి రాజగోపురం (శ్రీమట్టి అనంతరాయల గోపురం) 7 అంతస్తులతోను , బంగారు కలశాలతోను నిటారుగ తిరుపతి పట్టణం మధ్యలో ప్రత్యేకతను సంతరించుకొని వుంది. ఈ గోపురం కాకుండా మరో రెండు గోపురాలున్నాయి. నడిమిగోపురం 15వ శతాబ్దంలో నిర్మితమయింది. ఈ గోపురపు అధిష్టానంలో గోడల పై రామాయణంలో రాముడు తన బాణంలో 7తాటి చెట్లను కూల్చిన దృశ్యం, భాగవతంలోని గోపికా వస్త్రాపహరణ దృశ్యాలను చెక్కబడి వుంది, అంతేకాక అనేక దేవతా మూర్తుల శిల్పాలు కూడా ఉన్నాయి.

శ్రీపార్థసారథి ఆలయ ముఖమండపం కళ్యాణమండపం శ్రీకృష్ణదేవరాయల కళాభిరుచికి దర్పణం. ఇందులో శిల్పకళా నైపుణ్యం ప్రదర్శించబడింది. ముఖ్యంగా ఈ మండపంలో 4 విశిష్టమయిన నల్లరాతి స్థంభాల్లో ఎన్నో శిల్పాలున్నాయి. కేవలం ఐదారు అంగుళాల ఎత్తుగల కోలాట నృత్యభంగిమల శిల్పాలు వేదికపై కప్పులో వున్నాయి.

గోవిందుని ఆలయంలో వసంతమండపం, నీరాళీ మండపం, చిత్రకూట మండపం, కుంభ హారతి, లక్ష్మీదేవి మండపాలున్నాయి. ఆలయానికి అనుబంధంగా పుష్కరిణి ఉంది. దీనిని గోవిందరాజు పుష్కరిణి అంటారు. ఈ పుష్కరిణ లోనే తెప్పోత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ తెప్పోత్సవాలనే ‘నీరాజోత్సవం’ అని కూడా అంటారు.

అనేక ఇతర సన్నిధానాలు ఈ ఆలయంలోని ప్రత్యేకత. శ్రీపార్థసారథి ఆలయం, గోదాదేవి గుడి (అండాళ్ సన్నిధి) శ్రీకళ్యాణ వేంకటేశ్వర ఆలయం, శ్రీలక్ష్మీ దేవి ( పుండరీక వల్లి తాయారు) గుడి, శ్రీభాష్యకారుల సన్నిధి (రామానుజాచార్యులు), శ్రీ తిరుమలనంబి, శ్రీమధురకవి ఆళ్వార్ల సన్నిధి. శ్రీ తిరుమంగై అళ్వారు. శ్రీవేదాంత దేశికుల సన్నిధులు వున్నాయి. విశేషంగా గోవిందుని ఆలయంలో దాదాపుగా ప్రతిరోజూ ఏదో ఒక ఉత్సవం ఉంటుంది. అది ఆళ్వారుల వారోత్సవ, పక్షోత్సవ, నక్షత్రోత్సవాలు బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి.

ఎప్పుడూ కళకళాడుతుండే ఈ ఆలయంలో నిత్యకళ్యాణాలే అధికారులు, ఇతర ప్రభుత్వాధికారులు - జడ్జిలు - సాధారణంగా ఈ ఆలయానికి విచ్చేసి దర్శనాడులు నిర్వహించుకొని తమ మొక్కులు తీర్చుకుంటుంటారు,

కానీ రాజకీయ నాయకులు మాత్రం ఈ గుడికి రావాలంటే వెనుకంజ వేస్తారు. రాజకీయ హోదాలో గుడిలో కాలుపెడితే పదవి కాస్తా గోవిందా! ఇది మాత్రం బలమయిన నమ్మకం.

*- ఎంబిఎస్ గిరిధర్‌రావు*

## సిఎస్ దురాగతాలపై
# సీబీఐ విచారణ జరపాలి

- అసైన్డ్ చట్టాన్ని కాపాడాలి
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్. డి. విల్సన్

**విజయవాడ,మహానాడు:**

దళిత కార్పొరేషన్ల రద్దుకు, నరేంద్ర మోడీ ఢిల్లీ నుంచి పంపించే దళితుల నిధులు డైవర్ట్ కావడానికి పూర్తి బాధ్యత సిఎస్ జవహర్ రెడ్డి భరించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిజెపి అధికార ప్రతినిధి ఆర్డీవిల్సన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.


గతంలో ఎస్ఆర్ శంకరన్, కాకి మాధవరావు, సుజాత రావు వంటి అధికారులు కష్టపడి రూపొందించిన అసైన్డ్ చట్టం రద్దువెనక కారకుడు జవహర్ రెడ్డి అని విల్సన్ అన్నారు. జవహర్ రెడ్డిని సస్పెండ్ చేసి సిబిఐ విచారణ జరపాలన్నారు. ముఖ్యమంత్రి తప్పు చేసినా సరైన మార్గదర్శకత్వం వహించాల్సిన చీఫ్ సెక్రటరీ దళితుల పట్ల వ్యవహరించిన వైఖరి అగ్రకుల అహంభావాన్ని తెలియజేస్తుందని విల్సన్ దుయ్య బట్టారు.

దళితుల జీవితాల్లో మార్పు రావడానికి ఉపకరించే భూమి కొనుగోలు పథకం, పండ్ల తోటలు పెంపకం, నర్సరీ ఏర్పాట్లు లిడ్ క్యాప్ ద్వారా చర్మకారులకు ఉపకరించే అనేక పథకాలు రద్దుకు జగన్మోహన్ రెడ్డి ఎంత కారకుడో సిఎస్ జవహర్ రెడ్డి కూడా అంతే కాకూడని జవహర్ రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ జరపాలన్నారు. దళితుల భూమి మరి ఎవరికి దక్కకుండా పటిష్టమైన అసైన్ చట్టం తీసుకొస్తే దాన్ని తుంగలో తొక్కడానికి జవహర్ రెడ్డి కూడా ఒక కారకుడు అన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ పథకాలు రద్దుపై గత ఐదేళ్లుగా పోరాటం చేస్తున్న చీఫ్ సెక్రటరీకి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం దళిత వ్యతిరేక భావజాలమే ఉన్నారు . బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో దళిత గిరిజన బలహీన వర్గాల విద్యార్థులకు విద్యకు అవకాశం కల్పించలేకపోవడం దగ్గర నుంచి.. దళిత విద్యార్థులకు విదేశాలకు వెళ్లే అవకాశాన్ని కూడా గండి కొట్టింది జవహరే అన్నారు.

వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తాను తీసుకొచ్చిన దళిత పారిశ్రామిక విధానానికి కూడా తూట్లు పొడిచింది జగన్ జవహర్ రెడ్డి లేనన్నారు.

దళితులైన డాక్టర్ సుధాకర్ నుండి, మాస్క్ పెట్టుకోలేదని కొట్టి చంపేసిన కిరణ్ వరకూ దళితులేనని ఏనాడు వాళ్ళ



కుటుంబాల్ని అటు జగన్ రెడ్డి గాని ఇటు జవహర్ రెడ్డి గారి సందర్శించలేదని, పై ఇద్దరిపైన అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు.

దళితుడిని సుబ్రమణ్యాన్ని హత్య చేసిన అనంతబాబుని జగన్ రెడ్డి వెంటేసుకొని తిరుగుతుంటే అది తప్పుని ఏ రోజు జవహర్ రెడ్డి సూచించలేదని రాజ్యాంగపరంగా ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సూచనలు ఏమి ఆయన ఇవ్వలేదన్నారు. శిరో మండనం సంఘటనలో వరప్రసాద్‌కి మద్దతుగా రాష్ట్రపతి నుండి ఆదేశాలు వచ్చినా జవహర్ రెడ్డి అమలు చేయలేదన్నారు. జవహర్ రెడ్డి దురాగతాలపై బిజెపి అంతర్గత చర్చల్లో, తాను చర్చిస్తానని ఈ మేరకు ప్రధాని కూడా లేఖ రాస్తానని అన్నారు.

### స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

గత ఐదేళ్లుగా అనేక అవకాశాలు కోల్పోయిన ఆంధ్ర ప్రదేశ్లోని దళిత, గిరిజన బహుజనులకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాల్సి ఉందన్నారు. గతంలో అమలు చేసిన భూమి కొనుగోలు పథకం నుండి వాహనాల పంపిణీ వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా అమలు చేయాలన్నారు.

### నమ్మి మోసపోయిన వాలెంటర్లు

జగన్ ప్రభుత్వాన్ని నమ్మి వాలంటీర్లుగా పనిచేసిన చాలా మంది బడుగు వర్గాల యువత తో రాజీనామా చేయించిన జగన్ వైఖరి దారుణమని రాబోయే ప్రభుత్వాలు వాలంటరీగా పని చేసిన వారి జీవితాల్ని కాపాడాలి అన్నారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 27, మే 2024

# ఢిల్లీ బాద్‌షా ఎవరు?

## కేంద్రంలో అధికారం ఎవరి వైపు?

కేంద్రంలో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ వస్తుందా కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి వస్తుందా అనేది ఒక చర్చ. గత ఎన్నికల్లో భాజపాకు 303 సీట్లతో సంపూర్ణ మెజారిటీ వస్తే కాంగ్రెస్ పార్టీకి 52 సీట్లతో ప్రతిపక్ష హోదా కూడా లేదు. ఓటు శాతం చూసినా



భాజపాలో సగం మాత్రమే. ఈసారి కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి రావాలి అంటే కాంగ్రెస్ భారీగా సీట్లు ఓట్లు పుంజుకోవాలి భాజపా ఆమేరకు ఓట్లు సీట్లు నష్టపోవాలి. ఇది ఏమేరకు సాధ్యం అని చూస్తే..

దేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో భాజపా కాంగ్రెస్ మధ్య పోటీ ఉన్నది కేవలం 11. అందులో 5 పెద్ద రాష్ట్రాలు 6 చిన్న రాష్ట్రాలు మిగతా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు.

మహారాష్ట్ర 23/48, మధ్యప్రదేశ్ 28/29, కర్ణాటక 25/28 గుజరాత్ 26/26, రాజస్థాన్ 24/25 మొత్తం 156 స్థానాలల్లో 2019 ఎన్నికల్లో భాజపా 126 సీట్లు మహారాష్ట్ర శివసేన (18) తో కలిసి 144/156, ఛత్తీస్గఢ్ 9/11 హర్యానా 10/10 ఉత్తరాఖండ్ 5/5 హిమాచల్ ప్రదేశ్ 4/4 గోవా 1/2 మణిపూర్ 1/2 మొత్తం 34 స్థానాల్లో భాజపా సొంతంగా 31 సీట్లు.

భాజపా కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ ఉన్న ఈ రాష్ట్రాల్లో మొత్తం 190 సీట్లలో భాజపా సొంతంగా 157, శివసేనతో కలిసి 175 సీట్లు సాధించి... ఇండి రావాలి అంటే ముందుగా కాంగ్రెస్ భారీ సీట్లు సాధించి భాజపా భారీగా నష్టపోవాలి. ఇది సాధ్యమేనా అనేది ప్రధమ ప్రశ్న.

ఆ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలలో భాజపా కాంగ్రెస్ మధ్య పోటాపోటీగా ఉన్నా పార్లమెంటు ఎన్నికలకు వచ్చేసరికి జనం మోది వైపు మొగ్గు చూపారు. ఇది కాంగ్రెస్‌కి సవాల్.

పై రాష్ట్రాలలో భాజపా ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉన్నది కేవలం మహారాష్ట్రలో మాత్రమే. అక్కడ శివసేన పొత్తు ఇప్పుడు లేదు. అలా అని ఆ మేరకు కాంగ్రెస్ సొంతంగా లాభపడే అవకాశం కూడా తక్కువ.

భాజపా, కాంగ్రెస్ మధ్య పోటీ ఉన్న 11 రాష్ట్రాలలో 190 సీట్లు కాకుండా భాజపా ఇతర పార్టీల మధ్య కాంగ్రెస్ ఇతర పార్టీల మధ్య పోటీ ఉన్న రాష్ట్రాలు చూస్తే..

### భాజపా ఇతర పార్టీల మధ్య పోటీ ఉన్న రాష్ట్రాలు చూస్తే..

యూపీ 62/80లో ఎస్పీ పశ్చిమ బెంగాల్ 18/42 లో టిఎంసీ తో పోటీ. 2019 లో ఈ రెండు రాష్ట్రాల్లో భాజపా మొత్తం 80 సీట్లు కొల్లగొట్టింది. ఇపుడు యూపీలో ఎస్పీ కాంగ్రెస్ పొత్తు వలన భాజపా నష్టపోయినా కాంగ్రెస్ పార్టీకి లబ్ది లేదు. కారణం కాంగ్రెస్ పోటీ చేసేది కేవలం 17 సీట్లు. పశ్చిమ బెంగాల్ లో భాజపాకు సీట్లు పెరగొచ్చు. బీహార్ (40) లో జెడీయు(17) తో కలిసి పోటీ చేసి 22 మొత్తం 39/40 సీట్లు భాజపా సాధించింది అయితే ఈసారి నితీష్ విశ్వసనీయత కోల్పోవడం వలన అక్కడ నష్టపోవచ్చు. ఇక్కడ కూడా కాంగ్రెస్‌కి అదనపు లాభం లేదు.

### కాంగ్రెస్ ఇతర పార్టీల మధ్య పోటీ ఉన్న రాష్ట్రాలు చూస్తే..

పంజాబ్ (13) కేరళ(20) మాత్రమే ఇక్కడ కూడా కాంగ్రెస్ పొత్తుతో కలిసి 2019లో 23/28 ఇపుడు అంతకన్నా కాంగ్రెస్ పార్టీకి కొత్త లబ్ది లేదు

త్రిముఖ పోటీ ఉన్న రాష్ట్రాలు చూస్తే ఒరిస్సా (21) తెలంగాణ (17) అస్సాం (14) ఢిల్లీ(7). మొత్తం 59 2019 లో భాజపా 28 సీట్లు కాంగ్రెస్ 10 సీట్లు. తెలంగాణలో భాజపా కాంగ్రెస్ రెండూ సీట్లు పెంచుకుంటాయి. ఢిల్లీలో భాజపా నష్టపోతే ఒరిస్సా లో పెరగొచ్చు అస్సాంలో కాంగ్రెస్ లబ్ది ఉండే అవకాశం అధికంగా 5.

తమిళనాడు(38)లో కాంగ్రెస్ పార్టీ(8) ఇంతకన్నా అదనపు లబ్ది 1-3 ఉన్నా ఆంధ్రప్రదేశ్ (25)లో భాజపా 1-3 లాభం ఉండొచ్చు.

మిగిలిన 14 చిన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్నవి కేవలం 19 సీట్లు. వీటిలో అటు భాజపా ఇటు కాంగ్రెస్ పార్టీలకు పెద్దగా ఒరిగేది లేదు పెద్దగా పోయేది లేదు.

దక్షిణ భారతదేశంలో భాజపాకు కర్ణాటకలో ఎక్కువ నష్టం జరిగినా అదే దక్షిణ భారతదేశంలో తెలంగాణ, ఒరిస్సా ఆంధ్ర ద్వారా భర్తీ అయ్యే అవకాశం ఉంది.

భాజపా నష్టపోయి కాంగ్రెస్ ఎక్కువ లబ్దిపొందే అవకాశం ఉండేది - ఆ రెండు పార్టీల మధ్య పోటీ ఉన్న 11 రాష్ట్రాలలో మాత్రమే.

అక్కడ భాజపా 50 నష్టపోయి కాంగ్రెస్ 50 లాభం కలిగినా కాంగ్రెస్ పార్టీకి మొత్తం దక్కేది అధికంగా 100-110. మరోవైపు భాజపా 303లో అధికంగా 50 యూపీ బీహార్‌లో మరో 20 నష్టపోయినా కనీసం దక్కేది 230. It's extreme case. రాజ్యాంగం ప్రకారం అధిక సీట్లు దక్కించుకున్న పార్టీకి మాత్రమే ప్రభుత్వ ఏర్పాటుకి అవకాశం ఉంటుంది అని మరువకూడదు.

కాంగ్రెస్ అధికారంలో రావాలి అనుకోవడం కల!
కాంగ్రెస్ అధికారంలోకి రావడం కల్ల!!

## చంబల్ లోయకంటే వెయ్యి రెట్లు ఎక్కువగా

# మాచర్లలో దారుణాలు

- ఒక్కొక్కటి బయట పడుతున్న పిన్నెల్లి, అతని సోదరుడి అరాచకాలు
- బూత్ ఏజెంట్‌గా కూర్చున్నాడని దళితుడిపై దాడి... అతని భార్య బిడ్డలను చంపేందుకు యత్నం
- దళిత నా కొడకా బూత్ ఏజెంట్ లో కూర్చునే ధైర్యం ఎక్కడిదిరా అంటూ దారుణ దూషణలు
- మరో టీడీపీ ఏజెంట్ దుర్గంపూడి వెంకట్రెడ్డి, అతని కుమారులపై హత్యాయత్నం
- అడ్డుకోబోయిన అతని బిడ్డను వివస్త్రను చేసిన వైసీపీ నేతలు
- కళ్లప్పగించి చూస్తూ ఉండిపోయి పోలీసులు
- పిన్నెల్లి సోదరుల కంటే కిమ్ బెటర్.. బాధితుడు మాణిక్యరావు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, పిన్నెల్లి బాధితుడు మాణిక్యరావు, అడ్వకేట్ గూడపాటి లక్ష్మీనారాయణ

మంగళగిరి, మహానాడు:

కత్తిపట్టిన వాడు కత్తితో గొడ్డలి పట్టినవాడు గొడ్డలితో.. దౌర్జన్యం చేసిన వాడు దౌర్జన్యానికి బలికావడం ఖాయం. పిన్నెల్లి అరాచకాలు రోజుకు ఒకటి బయటకు వస్తున్నాయి. ఇప్పుడు పిన్నెల్లిపై పోలీసు శాఖ జూలు విప్పుతోంది. పిన్నెల్లి బాధితులు ఒక్కొక్కరు బయటకు వచ్చి తమ గొంతు వినిపిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు.

మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నా ఎస్సీ, నాఎస్టీ నా బీసీలు అంటూనే జగన్ రెడ్డి అతని తొత్తులు దళితులపైనే దాడులకు తెగబడుతున్నారు. వారి గొంతులు కోస్తున్నారు. పిన్నెల్లి సొంత గ్రామం కండ్లకుంటలో నోముల మాణిక్యరావుపై దాడే దీనికి నిదర్శనం. ఒక దళిత బిడ్డ టీడీపీకి మద్దతుగా బూత్ ఏజెంట్‌గా కూర్చుంటే.. మాదిగ నా కొడక నువ్వు బూత్ ఏజెంట్‌గా కూర్చునే వాడి వారా అంటూ అతన్ని నానా దుర్భాషలాడుతూ.. అతనిపై రాడ్లు కర్రలతో దాడి చేశాడు. ఇంత జరుగుతున్నా అక్కడ ఉన్న పోలీసులు చోద్యం చూశారే కాని అడ్డుకోలేదు.

వెంకట్రామిరెడ్డి కాళ్ల మీద పడినా వదలకుండా మాణిక్యాలరావు భార్య బిడ్డలపై ఘోరంగా దాడి చేసి దాన్ని వీడియో తీసి మాణిక్యరావుకు చూపించారంటే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అనిపిస్తుంది. మరో టీడీపీ ఏజెంట్ దుర్గంపూడి వెంకట్రెడ్డి అతని కొడ్డుకులను కర్రలు రాడ్లతో కొట్టి చంపేందుకు యత్నిస్తుంటే అడ్డుకోబోయి అతని బిడ్డను వివస్త్రను చేయడం మహిళా లోకానే కించరచడం. ఇటువంటి కిరాతకులను చెప్పుతో కొట్టాలి.

దళిత బిడ్డ ఏజెంటుగా కూర్చోవడం పాపమా? ఎస్సీలు ఈ రాష్ట్రంలో ఉండకూడదా..? ఎస్సీలపై ఇంత అరాచకంగా దాడులు జరుగుతుంటే పోలీసులు పట్టించుకోరా? 13 రోజుల నుండి మణిక్యరావు భార్య బిడ్డలను వదిలి తిరుగుతున్నాడు.

బయట ఊర్లలో ప్రాణాలు రక్షించుకుంటున్నాడు. మాచర్ల వెళితే మాణిక్యరావును చంపేస్తారు. వెంటనే పిన్నెల్లి, అతిని సోదరుడు వెంకట్రామిరెడ్డి అరాచకాలపై డీజీపీ, ఎలక్షన్ కమిషన్ దృష్టి పెట్టాలి. చంబల్ లోయ దుర్మార్గుల కంటే పిన్నెల్లి అతని సోదరుడు వెంకట్రామిరెడ్డిలు వెయ్యిరెట్లు దారుణంగా ఉన్నారు. వీళ్ల అరాచకాలు చూస్తుంటే ఏపీలో ఉన్నామా? టెర్రరిస్ట్ గ్రామాల్లో ఉన్నామా అనిపిస్తుంది. పోలీసు వ్యవస్థ బెల్ట్ ఇకనైనా టైట్ చేసి అరాచకపరులను కటకటాల్లోకి నెట్టాలి.

బాధితుడు మాణిక్యరావు మాట్లాడుతూ... పిన్నెల్లి సోదరుడు వెంకట్రామిరెడ్డి మా సొంత ఊరు కండ్లకుంట గ్రామం బూత్ నెంబర్ 144లోకి వచ్చి నన్ను దుర్భాషలాడారు. అంతుచూస్తామని నన్ను బెదిరించాడు. పోలింగ్ కేంద్రంలోనే పిన్నెల్లి అనుచరులు నన్ను కొట్టారు. టీడీపీ ఏజెంట్‌గా



కూర్చునే ధైర్యం నీకెక్కడిది మాదిగ నా కొడక అంటూ తిడుతూ దాడి చేశారు. పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అతని అనుచరులు 300 మంది నా కుటుంబంపైన దాడి చేశారు. పిన్నెల్లి నా పెద్దకుమారుడి పొత్తికడుపుపై తన్నాడు.

వెకంట్రామిరెడ్డి అతని అనుచరులు నా చిన్న కొడుకుని, భార్యను రాడ్లు కర్రలతో కొట్టారు. నా భార్య బిడ్డలను కొడుతున్న దృశ్యాలను వారి అనుచరుల మొబైల్ కు వీడియో కాల్ చేసి.. అది నాకు చూపిస్తూ నన్ను హేళన చేస్తూ... చూడరా నీ భార్య బిడ్డల దుస్థితి అంటూ ఇప్పటికైన నా కొడక బూత్ నుండి బయటకు వెళతావా లేదా అని దుర్భాషలాడతూ మానసికంగా నన్ను హింసించి మనో వేదనకు గురి చేశారు.

మా ఇంటికి అతి సమీపంలో ఉన్న మరో బూత్ ఏజెంట్ అయిన దుర్గంపూడి వెంకట్రెడ్డి ఇంటిపైకి వెళ్లి వెంకట్రెడ్డి కుమారులను తీవ్రంగా కొడుతున్న సందర్భంలో వెంకట్రెడ్డి కుమార్తె అడ్డు వస్తే ఆమెను కూడా వివస్త్రను చేసి పైశాచిక ఆనందం పొందారు. నా భార్య భయపడుతూ ఫోన్ చేసి వారు ఎంతకైనా తెగిస్తారు దయచేసి ఇక్కడికి రావద్దు.. చంపేస్తారని చెప్పగా నేను ట్రైనీ డీఎస్పీ జగదీష్ దగ్గరకు వెళ్లి జరిగింది అంతా చెప్పి నా ప్రాణాలతో పాటు నా కుటుంబాన్ని, దుర్గంపూడి వెంకట్రెడ్డి కుటుంబాన్ని కాపాడాలని వేడుకున్నాను.

నా భార్య బిడ్డలను కొట్టవద్దని నా వదిన పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కాళ్లు పట్టుకుని బ్రతిమాలినా వదల్లేదు. నా కుటుంబంపై పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి అంత కక్ష ఎందకు? పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి భయపడి అధికారులు నోరు మెదపలేదు. నాపై దాడి చేస్తున్నా పోలీసులు స్పందించలేదు. ట్రైనీ డీఎస్పీ జగదీష్ ఉండగానే పిన్నెల్లి రామకృష్ణ, అతని సోదరుడు వెంకట్రామిరెడ్డి నాపై దాడికి యత్నించారు. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని డీఎస్పీని సైతం వెంకట్రామిరెడ్డి బెదిరించాడు.

వెంటనే డీఎస్పీ నాతో పాటు మరో ముగ్గురు టీడీపీ ఏజెంట్లను వారి వాహనంలో ఎక్కించుకుని వెల్దుర్తి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. మాకు భద్రత కల్పించాలని చెప్పి వెళ్లిపోయారు. అక్కడిపోలీసులు మా ఫిర్యాదు తీసుకోవడానికి నిరాకరించారు. తరువాత టీడీపీ కార్యకర్తలు వచ్చి కూటమి అభ్యర్థి అయిన జూలకంటి బ్రహ్మారెడ్డి ఇంటికి తీసుకెళ్లారు. ఆ తరువాత ప్రాణ భయంతో హైదరాబాద్ పారిపోయాను.

టీడీపీ అధినేత చంద్రబాబు నాపై జరిగిన దాడిని తెలుసుకుని నాకు ఫోన్ చేసి పరామర్శించారు. నాకు నా కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వర్ల రామయ్యను కలవమని చెప్పారు. వర్ల రామయ్య నేను ఒక దళిత బిడ్డనని తెలుసుకుని ఆయన నాకు అండగా నిలబడ్డారు. నాకు దౌర్యం ఇచ్చారు. ఈ అరాచకాలపై పోలీసులకు ఈసీకి ఫిర్యాదు చేస్తాం..

# ప్రజలు అమాయకులు కాదు



- ఇన్కమ్ టాక్స్,ఇడి, సిబిఐల ద్వారా 26,000 కోట్ల రూపాయల సీజ్
- మీడియా సంస్థలలో, డిబేట్లలో, అనలిస్టుల పేరుతో, యాంకర్ల పేరుతో కడుపు మంట
- బిజెపి, మోడీ మీద అక్కసు వెళ్ళగక్కే కుహనా - లౌకికాలకు సమాధానం

జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి గతంలో కంటే ఓట్లు, సీట్లు తగ్గుతాయని కొంతమంది దేశ వ్యతిరేకులు, అవినీతిని ప్రోత్సహించేవారు, కమ్యూనిస్టులు, కాంగ్రెస్ లు, కుహనా లౌకికవాదులు, వాళ్ల వాళ్ల మీడియా సంస్థలలో, డిబేట్లలో, అనలిస్టుల పేరుతో, యాంకర్ల పేరుతో కడుపు మంట భరించ లేక, మన సిద్ధాంతానికి నూకలు చెల్లినవే అనే బాధ, రోజురోజుకు మన పరపతి సమాజంలో తగ్గిపోతుంది అనే భావనతో అబద్ధాలు చెబుతూ, సామాన్య ప్రజల మనసులను కలుషితం చేయుటకు ప్రయత్నం చేస్తున్నారు.

ఈ దేశంలో అవినీతిపరులను ఇన్కమ్ టాక్స్,ఇడి, సిబిఐల ద్వారా వేలకోట్ల అవినీతి సొమ్మును ప్రభుత్వం ఖజానాకు జమ చేసుకొని వారి మీద కఠినమైన శిక్షలు అమలు చేస్తున్నందుకా? ఇందులో రాజకీయ నాయకులు కేవలం 3% మాత్రమే. ఇప్పటికీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 26,000 కోట్ల రూపాయలను సీజ్ చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేసింది.

గతంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేవలం 30 కోట్ల రూపాయలు మాత్రమే పై డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వ ఖజానాకు జమయింది. ముఖ్యమంత్రిలను సైతం విడవకుండా దాడులు చేసి అరెస్టు చేస్తుంది ఇందుకు బిజెపి ప్రభుత్వానికి సీట్లు తగ్గుతాయా? అవినీతిపరుల పాలిట సింహ స్వప్నంగా, ఎవరూ కలలో కూడా ఊహించినంతగా దాడులు చేసి ప్రభుత్వాన్ని రక్షిస్తుంన్నదుకా!

వీరు చెబుతున్నంత మాత్రాన దేశ ప్రజలు అమాయకులు కాదు, తెలివి తక్కువ వారు అంతకన్నా కాదు. ఈరోజున గత పది సంవత్సరాలుగా బిజెపి అధికారంలోకి వచ్చి మోడీ నాయకత్వం చూసిన తర్వాత, విదేశాలలో సైతం భారతదేశానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చి, సబ్కా సాత్,సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ సబ్కా ప్రయాస్, మంత్రంతో వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న తరుణంలో, భారతదేశాన్ని 2047 కల్లా మొదటి స్థానంలో నిలపాలని ప్రణాళికలు రచిస్తున్నందుకా? గతంలో బిజెపికి వ్యతిరేకంగా ఉన్న శక్తులు సైతం బిజెపితో కలిసి పనిచేస్తూ, ప్రయాణం చేస్తున్నారు.

### బిజెపికి సీట్లు తగ్గుతాయో? పెరుగుతాయో ఒకసారి రాష్ట్రాల వారీగా తెలుసుకుందాం.

జమ్మూ కాశ్మీర్ లో 370 ఆర్టికల్ ఎత్తివేసిన తరువాత జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో గతంలో 9%,14% ఓటింగ్ జరుగుతున్న పరిస్థితి నుండి ఈ రోజున మిగతా భారతదేశంలో ఎంత శాతం (60% నుండీ 65 %)అయితే ఓటింగ్ లో పాల్గొంటున్నారో మిగతా రాష్ట్రాలకు తీసిపోకుండా ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నారు. ఆర్టికల్ 370 ఎత్తివేసిన తరువాత జమ్మూ కాశ్మీర్ అందాలను తిలకించుటకు దేశ, విదేశ ప్రజలు స్వేచ్ఛగా ఇప్పటికీ రెండు కోట్ల నలభై లక్షల మంది టూరిస్టులుగా వచ్చి తిలకించి, పులకించి పోయారంటే అక్కడ లా అండ్ ఆర్డర్ ఎంత అదుపులో ఉందో మనకు అర్థమవుతుంది.

ఎందుకు 370 ఆర్టికల్ ఎత్తివేసారో తెలుస్తుంది. సినిమా నిర్మాతల సైతం లొకేషన్ సెలెక్ట్ చేసుకుని షూటింగులకు రెడీ అవుతున్నారు. విదేశీ కంపెనీలు వ్యాపార అభివృద్ధి కోసం ప్రణాళికలు రచిస్తున్నారు తద్వారా ఆ రాష్ట్ర ప్రజలందరికీ అన్ని రకాలుగా జీవనోపాధి దొరికి,రాష్ట్ర దేశ ఆదాయం పెరిగి ప్రజలు సంతోషపడి, అక్కడక్కడ చెదురు మదురుగా జరుగుతున్న సంఘటనలను సైతం లెక్కచేయకుండా, విదేశీ శక్తుల, పాకిస్తాన్ టెర్రరిస్టుల ప్రభావాన్ని కూడా లెక్కచేయకుండా ఇది దేశంలో అంతర్భాగం అని ప్రపంచానికి చాటి చెబుతూ ఓటింగ్ లో పాల్గొంటున్న విషయం మనం చూస్తూనే ఉన్నాం.


ఈ పరిస్థితులన్నీ గమనించిన ఆక్రమిత కాశ్మీర్ లో ఉన్న ప్రజలు సైతం, ఈ పాకిస్తాన్ ఆగడాలను తట్టుకోలేకపోతున్నాము మాకు తినడానికి తిండి దొరకడం లేదు. అభివృద్ధి అంతకన్నా లేదు. మా ప్రాంత సంపదనంతా దోచుకుని పోతున్నారు. మమ్మల్ని భారతదేశంలో వచ్చి కలుపుకోండి అని ప్రాధేయపడుతున్నారు. ఇది ప్రపంచమంతా చూస్తూనే ఉంది.

2019 కంటే కూడా 2024 లో సీట్లు పెరిగే రాష్ట్రాల గురించి ఆలోచిద్దాం. గతంలో పశ్చిమబెంగాల్లో ఉన్న 18 సీట్ల నుండి 25 సీట్లకు ఎగబాకుతుంది బిజెపి. కారణం ఆ రాష్ట్రంలో హిందూ మహిళలకు జరిగిన అన్యాయాన్ని, సందేశ్ కాళీ లాంటి ఘటనలలో వారికి అండదండగా నిలబడ్డ బిజెపిని సామాన్య ప్రజల సైతం నమ్మారు. మమత బెనర్జీ షాజహాన్ లాంటి దేశద్రోహులకు, అరాచక శక్తులకు కొమ్ము కాస్తున్నందుకు పశ్చిమబెంగాల్ ప్రజలు చీదరించుకుంటున్నారు.

ఎప్పటినుండో దేశ పౌరసత్వం కోసం పోరాడుతున్న అధిక శాతం ఉన్న మోహితా లకు బిజెపి ప్రభుత్వం పౌరసత్వం ఇవ్వబోతుంది.దేశంలో సిఏఏను అమలు చేయాలని అమలు చేస్తే తృణాముల్ కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్న వర్గాలు పూర్తిగా దెబ్బతింటాయి బిజెపికి అనుకూలంగా ఉన్న వర్గాలు పూర్తిగా బలపడతాయి.

ప్రపంచ దేశాలలో సైతం మంచి పేరు ప్రతిష్టలు కలిగిన రామకృష్ణ మిషన్, భారతీయ సేవా సమాజ్, ఇస్కాన్ లాంటి సంస్థలను, భారత జాతీయ భావాలు కలిగిన సంస్థలను మమతా బెనర్జీ ఇష్ట ప్రకారం మాట్లాడిన తరువాత ఆ సంస్థల





స్వామీజీలు కాళ్లకు చెప్పులు లేకుండా నిరసన ప్రదర్శన చేసిన సంఘటనలు మనం చూస్తూనే ఉన్నాం ఇలాంటి ఘటనల వల్ల గతంలో బిజెపికి వ్యతిరేకంగా పనిచేసిన శక్తులు, ప్రజలు ఈరోజు దగ్గరయ్యారు కావున బిజెపికి సీట్లు పెరగబోతున్నాయి.

రాజస్థాన్ రాష్ట్రంలో గత ఆరు నెలల క్రితం కాంగ్రెస్ చేతిలో ఉన్న రాష్ట్రాన్ని బిజెపి గెలిచి, గతంలో బిజెపికి వచ్చిన 25 సీట్లు తిరిగి వచ్చేందుకు అవకాశం ఉంది. కానీ ఆ రాష్ట్రంలో జరుగుతున్న కొన్ని కులాధిపత్యాల వల్ల కొంతమంది బిజెపికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు కానీ దేశ సౌభాగ్య దృష్ట్యా సామాన్య ప్రజలు వారిని విశ్వసించక పోవచ్చు.

అస్సాం రాష్ట్రంలో ముఖ్యమంత్రి హేమంత్ బిస్వా శర్మ నాయకత్వంలో, వారి జాతీయ పరిపాలన నచ్చి పది సీట్ల కంటే మెరుగ్గా ఫలితాలు రాబోతున్నాయి. తూర్పు,ఉత్తర రాష్ట్రాలైన సెవెన్ సిస్టర్స్ లో అరుణాచల్ ప్రదేశ్ లో జరుగుతున్న 60 స్థానాల అసెంబ్లీ ఎన్నికల్లో, ఇప్పటికే 10 అసెంబ్లీ స్థానాలు బిజెపి సొంతం అయిపోయాయి. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం కూడా బిజెపి హస్తగతం కాబోతోంది. అదే విధంగా పార్లమెంటు స్థానాల్లో అధికంగా బిజెపికి సొంతం కాబోతున్నాయి.

వాస్తవ పరిస్థితులు ఈ విధంగా ఉంటే పనికట్టుకొని కొంతమంది కుహనా లౌకికవాదులు దేశ వ్యతిరేకులు బిజెపికి 200 సీట్లే వస్తాయి అని కొంతమంది 150,175 వస్తాయి అని కొంతమంది ప్రచారం చేసుకుంటున్నారు. వీరి ప్రచారం అంతా నవ్వుల పాలు కాబోతోంది ఖచ్చితంగా వీరి కుయుక్తులు ఎన్ని పన్నినప్పటికీ కూడా గతంలో వచ్చిన 303 సీట్ల కంటే అధికంగా రాబోతున్నాయి.

- కరణం భాస్కర్
ఆంధ్రప్రదేశ్ బిజెపి సీనియర్ నాయకులు
7386128877

జనం గుండె చప్పుడు

# మహానాడు

6

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 27, మే 2024

# జవహర్‌రెడ్డి 'చీఫ్ సెక్రటరీ'

- జగన్‌రెడ్డికి గులాంగా జీ హుజూర్ అంటున్నారు
- ఏరోజ్కైనా బాధ్యతలను సక్రమంగా నిర్వహించారా?
- కుంభకోణం చేసిందీ, లేనిదీ మా ప్రభుత్వం తేలుస్తుంది
- సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**అమరావతి, మహానాడు:**
విశాఖలో భూ కుంభకోణానికి సంబంధించి ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చేసిన వ్యాఖ్యలపై సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పందించారు. జవహర్‌రెడ్డి చీఫ్ సెక్రటరీ కాదు.. చీప్ సెక్రటరీ అంటూ మండిపడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ సీఎస్ కూడా ఇలా దిగజారలేదు. బాస్‌కు గులాంగా మారి దోపిడీకి జీ హుజూర్ అంటూ దారుణంగా వ్యవహరించారు. మీపై ఆరోపణలు చేశారని పరువు నష్టం దావా వేస్తామని గుంజుకుంటు న్నారే ...ఏ రోజ్కైనా సీఎస్ బాధ్యతలకు సక్రమంగా నిర్వర్తించారా? మీ హయాంలో రాష్ట్రంలోని వ్యవస్థలు కుప్పకూలిపోయాయి. ప్రజాప్రతినిధులు శాసనసభలో ఆమోదించిన బడ్జెట్ కేటాయింపులకు విలువ లేకుండా చేశారు. వ్యవసాయం, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, విద్య తదితర కీలక శాఖలకు కేటాయించిన నిధులను ఇష్టారాజ్యంగా మళ్లించే అధికారం మీకెవరిచ్చారు? జగన్‌మోహన్‌రెడ్డికి గులాంగా మారి చట్టాన్ని బూటు కాళ్ల కింద నలిపేయడం దుర్మార్గం. జగన్‌రెడ్డి దోచుకుంటున్న లక్షల కోట్లకు కౌంటింగ్ ఏజెంట్‌గా సీఎస్ మారిపోవడం దురదృష్టకర పరిణామం. మీరు కుంభకోణం చేసిందీ, లేనిదీ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తేలుస్తుంది. కానీ, రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖను భూ కుంభకోణాలకు అడ్డాగా మార్చేశారు. ప్రజల పాలిట పెనుశాపమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఎలా యాక్సెప్ట్ చేస్తారు. ఎవరూ అడగని రీ సర్వేను రైతు లపై ఎలా బలవంతంగా రుద్దుతారు? మా తాతలు, తండ్రులు ఇచ్చిన పొలాల్లో జగనన్న భూరక్ష పేరుతో రాళ్లు ఎలా నాటుతారు? మా ముత్తాతలు ఇచ్చిన ఆస్తు ల పత్రాలపై మేము రోజూ జగన్‌రెడ్డి ఫొటోలు చూసుకోవాలా? రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ హింస జరుగుతుంటే సీఎస్‌గా అదుపుచేయడంలో విఫలమై కన్ఫర్మ్‌డ్ ఐఏఎస్‌ల ఫైలుపై అంత ఆత్రమెందుకు? అని ప్రశ్నించారు.

# పిన్నెల్లి సోదరులపై మరో హత్యాయత్నం కేసు

- సీఐ నారాయణస్వామి స్టేట్‌మెంట్ ఆధారంగా నమోదు
- సిట్ రంగప్రవేశం తర్వాత మారిన పరిణామాలు



**మాచర్ల, మహానాడు:**
మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిపై మరో హత్యాయత్నం కేసు నమోద్కెంది. టీడీపీ కార్యకర్తలపై దాడి చేయబోయిన పిన్నెల్లి బ్రదర్స్, వారి అనుచరులను అడ్డుకున్న కారంపూడి సీఐ నారాయణ స్వామిపై రాళ్ల దాడి జరిగింది. దాంతో తీవ్రంగా గాయపడిన సీఐ తొలుత 10 మంది గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసినట్టు ఫిర్యాదు చేశారు.

సిట్ రంగప్రవేశం తర్వాత సీఐ స్టేట్‌మెంట్ ఆధారంగా ఐపీసీ 307 కింద పిన్నెల్లి సోదరులపై హత్యాయత్నం కేసు నమోదు నమోదు చేశారు. ఇప్పటికే పాల్వాయి గేట్ బూత్‌లో టీడీపీ ఏజెంట్ శేషగిరిరావుపై దాడి కేసులో పిన్నెల్లి సోదరులపై హత్యాయత్నం కేసు నమోద్కెంది. ఈ కేసులో ఇప్పటికీ వారు పరారీలోనే ఉన్నారు. వారి ఆచూకీపై ఇప్పటికీ పోలీసులు నోరు మెదపడం లేదు.

ఈవీఎం ధ్వంసం కేసులో మాత్రమే పిన్నెల్లికి జూన్ 6 వరకు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేసింది. పిన్నెల్లి వ్యవహారంలో నివేదిక తెప్పించు కున్న కేంద్ర ఎన్నికల సంఘం అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతోంది.

# రాష్ట్రంలో 615 మందికి ఒక పోలీస్!

- 24,247 ఖాళీలు ఉన్నట్లు బీపీఆర్‌డీ నివేదిక



**హైదరాబాద్,**
తెలంగాణలో 615 మంది పౌరులకు ఒక పోలీసు ఉన్నట్లు బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (బీపీఆర్‌డీ) వెల్లడిరచింది. వాస్తవానికి లక్ష మంది పౌరులకు 226 మంది పోలీసులు ఉండాలి. అంటే 442 మందికి ఒకరు ఉండాలి. కానీ లక్ష మంది పౌరులకు 163 మంది పోలీసులు ఉన్నట్లు తేలింది. 2023 జనవరి 1 నాటికి దేశవ్యాప్తంగా పోలీసు శాఖ స్థితిగతులపై బీపీఆర్‌డీ నివేదిక వెలువరించింది. రాష్ట్ర పోలీసు శాఖలో 24,247 ఖాళీలు ఉన్నట్లు పేర్కొంది.

# రాష్ట్రానికి పట్టిన గ్రహణం జూన్ 4న వీడనుంది

- స్థానిక సంస్థలకు మంజూరైన నిధులు దారిమళ్లించారు
- ఈ ఎన్నికల్లో జగన్‌రెడ్డికి తమ సత్తా చూపించాం
- చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని దేవుళ్లను మొక్కుకున్నా
- పీఆర్ చాంబర్ అధ్యక్షుడు, టీడీపీ నేత వై.వి.బి.రాజేంద్రప్రసాద్




**శ్రీకాళహస్తి, మహానాడు:**
ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని భగవంతుడిని కోరుకున్నట్లు పీఆర్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు, టీడీపీ నేత వై.వి.బి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. తిరుమల శ్రీవారు, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి, శ్రీకాళహస్తిలోని పరమశివుడిని ఆయన దర్శించుకున్నారు. రాష్ట్రానికి పట్టిన గ్రహణం వీడి మంచిరోజులు రావాలని మొక్కుకున్నారు. ఆదివారం శ్రీకాళహస్తిలో స్వామివారి దర్శనం అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పంపించిన ఆర్థిక సంఘాల నిధులు రూ.8629 కోట్లను జగన్ ప్రభుత్వం దిగమింగిందని తెలిపారు. దానిపై పంచాయతీరాజ్ చాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేసినా జగన్ స్పందించక పోవడంతో ఈ ఎన్నికల్లో తమ తడాఖా చూపించామని, దాని ఫలితం జూన్ 4న తెలుస్తుందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కొత్తగా రెండునెలల క్రితం రాష్ట్రాని కి పంపించిన రూ.988 కోట్లను చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి గ్రామ పంచాయ తీలకు విడుదల చేయకుండా దారి మళ్లించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే ఆ నిధులను గ్రామపంచాయతీలకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమా వేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్, సర్పంచుల సంఘం నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య, చొక్కా ధనుంజయ యాదవ్, కిరణ్, రవి, ప్రకాష్ నాయుడు, కుప్పాల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఛాతీలో దిగిన బాణం!

- 24 గంటలపాటు విలవిలలాడిన గిరిజన యువకుడు
- ప్రాణాపాయస్థితిలో హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు
- మూడుగంటలు శస్త్రచికిత్స చేసి కాపాడిన వైద్యులు

**హైదరాబాద్:**
ప్రమాదవశాత్తు ఛాతీలో దిగిన బాణంతో దాదాపు 24 గంటలు విలవిలలాడుతూ నరకయాతన అనుభవించిన ఓ గిరిజన యువకుడికి నిమ్స్ వైద్యులు శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు.





నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, కార్డియో థెరపిక్ విభాగాధిపతి అమరేశ్వరరావు, సీనియర్ వైద్యుడు గోపాల్ శనివారం తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఊసూర్ ప్రాంతాని కి చెందిన సోది నంద(17) అనే గుత్తి కోయ తెగకు చెందిన యువకుడు గురువారం స్థానిక అడవిలోకి వెళ్లాడు. ప్రమాదవశాత్తు బాణం ఛాతీలో దిగింది. వెంటనే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచనల తో వరంగల్ ఎంజీఎంకు, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు శుక్రవారం సాయంత్రం తీసుకొచ్చారు.


## మూడుగంటల పాటు శస్త్రచికిత్స

వైద్యులు తొలుత సీటీ స్కాన్ తీశారు. ఊపిరితిత్తుల పక్క నుంచి గుండెలోని కుడి కర్ణికలోకి బాణం గుచ్చుకున్నట్లు గుర్తించారు. అప్పటికే భారీగా రక్తస్రావమైంది. దీంతో ఒకవైపు రక్తం ఎక్కిస్తూనే మూడు గంటల పాటు సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి బాణాన్ని తొలగించారు. అది దిగిన చోట రక్తస్రావమై గడ్డకట్టడంతో ప్రాణాపాయం తప్పిందని పేర్కొన్నారు. ఆ యువకుడు సొంతంగా బాణాన్ని తీసే ప్రయత్నం చేసి ఉంటే మరింత రక్తస్రావమై పరిస్థితి చేజారిపోయేదని వివరిం చారు. మానవీయ కోణంలో ఈ చికిత్సను నిమ్స్ పూర్తి ఉచితంగా చేసిందని, కోలుకున్న వెంటనే డిశ్చార్జి చేస్తామని చెప్పారు. శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించిన అమరేశ్వరరావు బృందాన్ని నిమ్స్ డైరెక్టర్ అభినందించారు.

వాట్సాప్ గ్రూప్ ఎగ్జిట్ అయ్యాడని

# టీచర్ సస్పెన్షన్


- కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు
- ఉపాధ్యాయ వర్గాల్లో పెద్దఎత్తున విమర్శలు




**విజయవాడ:**
పాఠశాల వాట్సాప్ గ్రూప్ నుంచి ఎగ్జిట్ అయ్యాడని ఓ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ మొగల్రాజపురం బీఎస్‌ఆర్కే మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయుడు ఎల్.రమేష్ స్కూల్ గ్రూప్ వాట్సాప్ గ్రూప్ నుంచి ఎగ్జిట్ అయ్యాడు. దాంతో ఉన్నతాధికారులు ఇచ్చే ఆదేశాలను ఆయన మిస్ అవుతున్నారని భావించి ఆయనను వివరణ అడిగారు. అయితే తనకు కంటి సమస్య ఉందని మొబైల్ ఫోన్‌ను అదే పనిగా వాడవద్దని, ముఖ్యంగా వాట్సాప్ చూడవద్దని వైద్యుడు సూచించారని వివరణ ఇచ్చాడు. అయితే నోటి మాట చెల్లదని, వైద్యుడు ఇచ్చిన సూచనల డాక్యుమెంట్లు సమర్పించలేదన్న కారణంతో సస్పెండ్ చేశారు. దీనిపై ఉపాధ్యాయ వర్గాల్లో పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. వాట్సాప్ వాడకపోవ డం తప్పు ఎలా అవుతుందని, అదేమీ నిర్బంధం కాదని చెబుతున్నాయి. అది ఒక ప్రైవేట్ సంస్థకు సంబంధించిన యాప్, ప్రభుత్వ అధికారిక సమాచార మార్గం కాదని గుర్తు చేస్తు న్నారు. వాట్సాప్‌లు లేక ముందు కూడా స్కూళ్లు, ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తు చేస్తున్నారు. స్మార్ట్ ఫోన్ వాడాలా వద్దా అన్నది వ్యక్తిగత ఇష్టం. వాట్సాప్ ఉన్న వారికి ఆదేశాలు వాట్సాప్‌లో ఇచ్చి.. లేని వారికి మరో పద్ధతిలో సమాచారం ఇస్తే సరిపోయేదానికి ఇలా సస్పెండ్ వేటు వేయ డమేమిటని విమర్శిస్తున్నారు.

# వైసీపీ రిగ్గింగ్‌ను అడ్డుకోవడం తప్పా?


- పోలింగ్ కేంద్రంలోనే కొట్టారు...
- నా కుటుంబంపైనా దాడి చేశారు
- కాళ్లు పట్టుకుని బతిమాలినా వినలేదు
- పిన్నెల్లి సోదరుల కంటే కిమ్ బెటర్
- వెంకట్రామిరెడ్డి బాధితుడు మాణిక్యరావు ఆవేదన



**మాచర్ల, మహానాడు:**
పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకట్రామిరెడ్డి బాధితుడు మాణిక్యరావు ఆదివారం విలేఖరుల సమావేశంలో తనపై, తన కుటుంబంపై జరిగిన దాడిని వివరించారు. వెంకట్రామిరెడ్డి దుర్భాషలాడి అంతుచూస్తామని బెదిరించారు. పోలింగ్ కేంద్రంలోనే పిన్నెల్లి అనుచరులు నన్ను కొట్టారు. టీడీపీ ఏజెంట్‌గా కూర్చునే ధైర్యం నీకెక్కడిది అంటూ దాడి చేశారు. పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి నా కుటుంబంపైనా దాడి చేశారు. పిన్నెల్లి అనుచరులు నా పెద్ద కుమారుడి పొట్టపై తన్నారు. నా వదిన వారి కాళ్లు పట్టుకుని బతిమాలినా వదల్లేదు. నా కుటుంబం పై పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి అంత కక్ష ఎందుకు? ఆయనకు భయపడి అధికారులు నోరు మెదపలేదు. నాపై దాడి చేస్తున్నా పోలీసులు స్పందించలేదు. డీఎస్పీ ఉండగానే పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి నాపై దాడికి యత్నించారు. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని డీఎస్పీని సైతం బెదిరించారు. పిన్నెల్లి సోదరుల కంటే కిమ్ బెటర్. నన్ను చంపేంత తప్పు నేను ఏం చేశాను? వైసీపీ చేస్తున్న రిగ్గింగ్‌ను అడ్డుకోవడ మే నేను చేసిన తప్పా? అని ప్రశ్నించారు.

# ఆర్వో సీల్ లేకున్నా పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటు

- ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు
- సంతకం ఉన్నా సరిపోతుందని వెల్లడి
- సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఉత్తర్వులు




**అమరావతి:**
ఏపీలో పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటులో ప్రతిపక్షాలకు భారీ ఊరట లభించింది. పోస్టల్ బ్యాలెట్ పేపర్ వెనక రిటర్నింగ్ అధికారి సంతకం ఉండి ...సీల్ లేదన్న కారణంతో పోస్టల్ బ్యాలెట్ తిరస్కరించకూడదని ఎన్నికల సంఘం ఆదేశాలు ఆదే శాలు జారీ చేసింది. రిటర్నింగ్ అధికారి సంతకానికి, బ్యాలెట్ చెల్లుబాటుకు సంబంధం లేదని స్పష్టం చేసింది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్‌పై కూడా గెజిటెడ్ అధికారి సంతకం ఉండి... సీల్ లేదన్న కారణంతో బ్యాలెట్ చెల్లదని చెప్పకూడదని పేర్కొంది. ఓటర్ తమ బ్యాలెట్ పేపరులో సక్ర మంగా వేశారా? లేదా? అని మాత్రమే చూడాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికా రులకు సీఈవో ఆదేశాలు ఇచ్చారు. రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, సూపర్‌వైజర్లకు ఈ మేరకు సమాచారం ఇవ్వాలని సూచించింది. అవసరమైతే శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వెనుక రిటర్నింగ్ అధికారి సీల్ వేయడం ఆయన బాధ్యత అని స్పష్టం చేసింది. ఫెసిలిటేషన్ సెంటర్ గెజిటెడ్ అధికారి సంతకం, సీల్ వేయడం కూడా అక్కడి అధికారులు బాధ్యత అని గుర్తు చేసింది.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 27, మే 2024

# 5 దశల్లో 50.72 కోట్ల మంది ఓటేశారు



**న్యూఢిల్లీ, మహానాడు:**
దేశంలో తొలి 5 దశల ఎన్నికల్లో 76.41 కోట్ల మంది ఓటర్లకు గాను 50.72 కోట్ల మంది ఓటు వేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 19న 102 ఎంపీ స్థానాలకు 11 కోట్ల మంది, ఏప్రిల్ 26న 88 ఎంపీ స్థానాలకు 10.58 కోట్ల మంది, మే 7న 94 స్థానాలకు 11.32 కోట్లు, మే 13న 96 స్థానాలకు 12.25 కోట్లు, మే 20న 49 స్థానాలకు 5.57 కోట్ల ఓట్లు నమోదయ్యాయని వెల్లడిరచింది.

గణాంకాల వెల్లడిలో ఆలస్యం లేదని, పోలింగ్ సమాచారం ఎప్పటికప్పుడు యాప్‌లో అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడిరచింది.



# పౌల్ట్రీ ఫారంలో 3600 కోళ్లు అగ్నికి ఆహుతి

**కుప్పం:**
చిత్తూరు జిల్లా కుప్పం సరిహద్దులోని తమిళనాడు రాష్ట్రం వానియంబడి సమీపంలో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వానియంబడీకి చెందిన రమేష్ తన వ్యవసాయ పొలం వద్ద పౌల్ట్రీ ఫారం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. పది రోజుల క్రితం రమేష్ 3600 కోళ్లను కొనుగోలు చేశాడు. కాగా ఆదివారం ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో పౌల్ట్రీ ఫారం చుట్టూ మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో పౌల్ట్రీ ఫారం లోని 3600 కోళ్లు అగ్నికి ఆవుతవగా సుమారు మూడు గంటలసేపు అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపు చేశారు.

## జూన్ 14 తర్వాత కూడా
# పాత ఆధార్ పనిచేస్తుంది

జూన్ 14 తర్వాత పాత ఆధార్ కార్డులు పనిచేయవంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఉడాయ్ ఖండించింది. గత పదేళ్లుగా ఆధార్ కార్డును ఎలాంటి





అప్‌డేట్ చేసుకోని వారు జూన్ 14లోగా ఉచితంగా అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. గడువు తర్వాత అప్‌డేట్ చేసుకోవాలంటే కొంత రుసుము చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. అప్‌డేట్ చేయని పాత ఆధార్ కార్డులు పని చేయకపోవడం అనేది ఉండదని స్పష్టం చేసింది.

## ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్
# మెగా వైద్యశిబిరం

- 470 మందికి పైగా వైద్యపరీక్షలు
- సేవలందించిన సూపర్‌స్పెషాలిటీ వైద్యులు

**గుంటూరు, మహానాడు:**
గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని ఏటుకూరులో ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వ ర్యంలో ప్రతి ఆదివారం ఆరోగ్య వారం కార్యక్రమంలో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 11 మంది సూపర్ స్పెషాలిటీ వైద్యులు వైద్యసేవలు అందించారు. సుమారు 470 మంది పాల్గొనగా వైద్య పరీక్షలు




చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ చైర్మన్ డేగల ప్రభాకర్ మాట్లాడుతూ పేదలకు వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశంతో వైద్యులు సేవాభా వంతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఉగ్గిరాల సీతా రామయ్య, కార్పొరేటర్ వాసు, నిశంకరరావు అమర్నాథ్, డాక్టర్లు అన్వేష్‌కు మార్, సాయి రాజశేఖర్, తేజస్వి, కుప్పు స్వామి, శిరీష, పవన్, మాధవిలత, గోపికృష్ణ, జూనియర్ డాక్టర్లు సోనియా, రీనా, దేదీప్య, తదితరులు పాల్గొన్నారు.





# తెలుగు సాహిత్యానికి బుద్ధప్రసాద్ కృషి ప్రశంసనీయం

- మండలి జన్మదిన వేడుకల్లో గజల్ శ్రీనివాస్
- శ్రీరమణ వ్యాసరమణీయం పుస్తకం అంకితం

**అవనిగడ్డ, మహానాడు:**
తెలుగు సాహిత్యానికి మండలి బుద్ధప్రసాద్ కృషి ప్రశంసనీయమని, ఆయన తెలుగు ప్రజల అభిమాన ధనుడని గజల్ మ్యాస్ట్రో గజల్ శ్రీనివాస్ కొనియా డారు. ఆదివారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ 68వ జన్మదిన వేడుకలు కృష్ణా జిల్లా రచయితల సంఘం, దివిసీమ సాహితీ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సుప్రసిద్ధ సాహితీవేత్త శ్రీరమణ రచించిన వ్యాసరమణీయం పుస్తకాన్ని ఆవిష్కరించి కృతిని మండలి బుద్ధప్రసాద్‌కు అంకితమిచ్చారు. విశ్వనాథ సాహిత్య అకాడ మీ దీనిని ప్రచురించింది. ఈ సభలో మండలి బుద్ధప్రసాద్‌తో పాటు గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. తెలుగు సాహిత్యానికి మండలి సేవలను గజల్ శ్రీనివాస్ ప్రశంసించారు.

### వ్యాస రమణీయం అంకితం అదృష్టం

అనంతరం మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో సుప్రసిద్ధ సాహితీవేత్త రమణ రచించిన వ్యాస రమణీయం కృతిని తనకు అంకితం ఇవ్వ టం తన అదృష్టమని తెలిపారు. తెలుగు భాష అభివృద్ధికి, సంస్కృతి, సాహిత్య పరిరక్షణకు రాజకీయ పదవుల ద్వారానే కృషి చేసే అవకాశం దక్కిందన్నారు. ఈ ఎన్ని కల్లో అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలు తనకు అండగా నిలిచారని, గెలుపు తథ్యమని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. తెలుగు భాష పరి రక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సినీ రచయిత బుర్రా సాయిమాధవ్, జన చైతన్య వేదిక అధ్యక్షుడు వి.లక్ష్మణ రెడ్డి, ఇండియన్ బ్యాంక్ రిటైర్డ్ ఏజీఎం కొప్పర్తి రాంబాబు, గౌరవ అతిథి వీఐవీఏ, వీవీఐటీ అధ్యక్షుడు వాసిరెడ్డి విద్యాసాగర్, విశ్వనాథ సాహిత్య అకాడమీ కార్యదర్శి మోదుగుల రవికృష్ణ, కృష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచందు పాల్గొన్నారు.

# తాగునీటి లీక్‌ను సరిచేయాలని కమిషనర్ ఆదేశం

### మరమ్మతులు ప్రారంభించిన ఇంజనీరింగ్ సిబ్బంది
### నేటి ఉదయానికి పనుల పూర్తిచేస్తామని వెల్లడి

**గుంటూరు, మహానాడు:**
సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద జీఎంసీ తాగునీటి సరఫరా 600 ఎంఎం డయా పంపింగ్ లైన్ ఎయిర్ వాల్వ్‌పై ఏర్పడిన లీక్‌ను వెంటనే సరిచేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదివారం ఇంజినీరింగ్ అధికారులను ఆదేశిం చారు. శాశ్వత ప్రాతిపదికన లీకులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నగరంలోని అన్ని ఏఈ డివిజన్ల పరిధిలో లీకులు గుర్తించి, సమగ్ర తాగునీటిని అందించేందు కు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

కమిషనర్ ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ సిబ్బంది తాత్కాలికంగా మరమ్మతులు ప్రారంభించారు. సోమవారం ఉదయం నాటికి పూర్తి చేస్తామని ఎంఎల్‌వో మహేష్ తెలిపారు.



# పిన్నెల్లి హత్యకు పోలీసులతో టీడీపీ కుట్రలు

- కారంపూడి విధ్వంసం వారిదే ప్రధాన హస్తం
- పల్నాడు ఐజీ నేతృత్వంలోనే బరితెగించారు
- మారణాయుధాలతో పచ్చమూకల దాడులు
- ఆపకుండా ముందే వెళ్లిపోయిన పోలీసులు
- హత్యాయత్నం చేస్తే వారిపై కేసులు పెట్టలేదు
- వైసీపీ నేతల ఇళ్లు, షాపులే లక్ష్యంగా తెగబడ్డారు
- ఎన్నికల సంఘం తీరు దుర్మార్గంగా ఉంది
- జూన్ 4 తర్వాత అందరి ఆటలు సాగవ్
- మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని

**తాడేపల్లి, మహానాడు:**
వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం విలేఖరుల సమావేశంలో పార్టీ నాయకుడు పేర్ని నాని మాట్లాడారు. కారంపూడి ఘటనకు టీడీపీతో కలిపి పోలీసులు కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. కారంపూడిలో వైసీపీ నేతల ఇళ్లు, షాపులే లక్ష్యంగా పచ్చముఠా దాడులకు తెగబడిం దని, పోలింగ్ తర్వాత కూడా రెచ్చి పోయారన్నారు. విధ్వంసం చేస్తున్న పచ్చమూకలను నిరోధించకుండా పోలీసు అధికారులు బరితెగించి ప్రవర్తించారని మండి పడ్డారు. వైసీపీకి ఓటు వేయకుండా అడ్డుకున్నారు. కర్రలు, రాడ్లతో తరిమి తరిమికొట్టారు. టీడీపీ నేతలు హత్యాయత్నం చేస్తే వారిపై కేసులు పెట్టలేదు. పాల్వాయి గేటులో విధ్వంసం జరిగితే పోలీసులకు ఏమాత్రం పట్టలేదు. పల్నాడు ఎస్పీ, ఇతర పోలీసు అధికారులకు పిన్నెల్లి ఫోనే చేసి చెప్పినా పట్టించుకోలేదు. పోలింగ్ ఆగినట్లు ప్రిసైడిరగ్ ఆఫీసర్ లాగ్ బుక్‌లో ఎక్కడా లేదు. పోలింగ్ రోజే ఎందుకు ఎఫ్ఐఆర్ కట్టలేదు. ఈవీఎం ధ్వంసం చేశారని ఈనెల 15వ తేదీన ఫిర్యాదు చేశారు. పోలింగ్ రోజు ఎందుకు ఫిర్యాదు చేయలేదు.

### ఏసీపీ ఉన్నా చోద్యం చూశారు..

పాల్వాయిగేటు గ్రామంలో దాడులు జరుగుతున్నా ఏసీపీ సుప్రజ ఉండి కూడా చోద్యం చూస్తూ ఉన్నారు. ఆమె వాహనం కూడా అక్కడే కనిపించింది. టీడీపీ వారు కర్రలు, రాళ్లతో స్వైరవిహారం చేస్తున్నా పట్టించుకోలేదు. గొడవలను ఆపటా నికి ఆమె ప్రయత్నించలేదు. కనీసం కేసు కూడా నమోదు చేయలేదు. పిన్నెల్లి ధ్వంసం చేస్తు న్నట్టు చూపిస్తున్న వీడియో ఎలా బయటకు వచ్చింది? నా ఆఫీసు నుంచి వెళ్లలేదని ఎన్నికల ప్రధాన అధికారి బాధ్యత లేకుండా మాట్లాడారు. ఉన్న తాధికారి అయి



ఉండి మీరు మాట్లాడే భాష అలా ఉండచ్చా. ఎన్నికల వ్యవస్థకు తండ్రిగా వ్యవహరించాల్సిన మీరు..దున్నపోతు ఈనిందని కేంద్ర ఎన్నికల సంఘం చెప్పగానే దూడని కట్టేయమని రాష్ట్ర ఎన్నికల అధికారి అంటున్నారని మండిప డ్డారు.

### ఆమె చెప్పినట్లు ఆడారు

ఎస్సై, సీఐలు ఎక్కడా కూడా పిన్నెల్లి పేరు తేలేదు. ఈసీ నియామకంతో నియ మించిన అధికారులంతా టీడీపీ కోసం పనిచేశారు. ఒక పార్టీ అధ్యక్షురాలు బరితెగించి పిటిషన్ ఇస్తే ఆమె చెప్పినట్టు అధికారులను మార్చారు. ఒక అధికారి కుటుంబంలో ఎవరైనా రెడ్డి కులస్తులను చేసుకుంటే నిర్దాక్షిణ్యంగా మార్చారు. ఆమె తప్పుడు ఫిర్యాదులు ఇచ్చినందుకు ఈసీ నోటీసులు ఇవ్వాలి. కానీ ఆ పని చేయకపోగా ఆమె చెప్పిన అధికారులను నియ మించారు. టీడీపీ నేతలు హత్యా యత్నం చేస్తే వారిపై కేసులు పెట్టలేదు.

### ఎన్నికల సంఘం తీరు దుర్మార్గం

ఈనెల 21న పిన్నెల్లిని అరెస్ట్ చేయాలని ఈసీ ఆదేశిం చింది. డీజీపీకి అందిన సిట్ నివేదికలో పిన్నెల్లి పేరు ఎక్కడా ప్రస్తావన లేదు. లోకేష్ ట్వీట్ చేస్తే ఈసీ చర్యలకు ఆదేశిస్తుందా. కేంద్రం ఎన్నికల సంఘం వెంటనే ఎమ్మెల్యేని అరెస్టు చేయమని ఆదేశించింది. కోర్టులకు కూడా లేని అధికారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఉపయో గించాలని చూసింది. కేంద్ర ఎన్నికల సంఘం తొందర పాటు చర్యలకు దిగటం దారుణం. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే పిన్నెల్లి తరపు లాయర్ కోర్టులో గట్టిగా వాదిం చి బెయిల్ తెచ్చుకున్నారు. అయినా ఏదో ఒక పాత కేసుల్లో ఎమ్మెల్యేను అరెస్టు చేయటానికి పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. టీవీ చానల్స్‌లో చూసిన తర్వాతే ఎన్నికల కమిషన్ అధికారులు స్పందిస్తారా. ఈసీ కూడా దుర్మార్గంగా వ్యవహ రిస్తోంది. పోలీసుల తీరు దారుణంగా ఉంది.

### మీ డ్రామాలు తెలియదా...
### పిన్నెల్లి హత్యకు కుట్ర పన్నారు

కారంపూడిలో విధ్వంసం చూస్తూ ఉండిపోయారు. సీఐ నారాయణస్వామికి గాయమైతే 10 రోజుల వరకు ఎందుకు స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. సీఐకు గాయమైన పదిరోజుల తర్వాత ఎఫ్ఐఆర్ కడతారా? నాలుగో తేదీ దాకా మీ డ్రామాలు కుదు రుతాయేమో? పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హత్యకు టీడీపీ తీవ్రంగా పనిచేస్తోంది. పిన్నెల్లి హత్యకు పోలీసుల ద్వారా కుట్ర పన్నారు. అయ్యా టీడీపీ వాళ్లు నన్ను చంపేందుకు మాచర్ల వస్తున్నారని ఫోన్ చేసి ఎస్పీకి చెప్పుకుంటే ఉన్న సిబ్బందినే తొలగించారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంటిముందు ఉన్న పారామిలిటరీ బలగా లను ఎందుకు తొలగించారు? రాష్ట్రపతి, గవర్నర్‌కు మొరపెట్టుకుంటేగానీ మళ్లీ పారా మిలటరీ బలగాలను పంపారు.

ఈ కుట్రకు సహకరిస్తున్న ప్రతి పోలీసు అధికారి ఖచ్చితంగా ఫలితం అనుభవిస్తారు. పల్నాడులో పోలీసు ఐజీ నేతృత్వం లోనే ఈ కుట్రలన్నీ జరుగుతున్నాయి. ఎల్లో మీడియాలో వార్తలు రాయగానే పోలీసులు, ఎన్ని కల సంఘం అధికారులు చర్యలకు దిగుతున్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మీద హత్యాయత్నం కేసు పెట్టారు. టీడీపీ అభ్యర్థి అరవింద బాబు ఇంట్లో బాంబులు దొరికితే కేసు కూడా పెట్టకుండా వదిలేశారని ధ్వజమెత్తారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ సోమవారం 27, మే 2024




### "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి"

## ట్రైలర్ విడుదల

కథలు, పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ సినిమా సినిమాకి తన స్థాయిని పెంచుకుంటూ వెళ్తున్న మాస్ కా దాస్ విశ్వక్ సేన్.. "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" అనే మరో వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. నేహా శెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో ప్రముఖ నటి అంజలి కీలక పాత్రలో కనువిందు చేయనున్నారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర ట్రైలర్ ను విడుదల చేశారు నిర్మాతలు.

"గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" సినిమా ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం మే 25 తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని దేవి 70 ఎంఎం థియేటర్‌లో జరిగింది. అభిమానుల కేరింతల నడుమ చిత్ర బృందం ట్రైలర్ ను విడుదల చేసింది.

"గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ఘన విజయం సాధించడమే కాకుండా, తన కెరీర్ లో ఉత్తమ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని.. సినిమా పట్ల తనకున్న నమ్మకాన్ని అభిమానులతో పంచుకున్నారు విశ్వక్ సేన్. ఆయన మాటలను నిజం చేసేలా ట్రైలర్ అద్భుతంగా రూపొందించబడింది.

"లంకల రత్న" అనే శక్తివంతమైన పాత్రలో విశ్వక్ సేన్ కనిపిస్తున్నారు. ఆ పాత్రలో ఆయన ఒదిగిపోయిన తీరు అమోఘం. తనదైన ఆహార్యం, అభినయంతో పాత్రకు నిండుదనం తీసుకొచ్చారు. "లంకల రత్న" పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో సందేహం లేదు. సామాన్యుడి నుండి అసామాన్యుడిగా ఎదిగిన ఆ పాత్ర ప్రయాణం ఎలా ఉండబోతుందో చూపించిన తీరు.. సినిమా పట్ల ఆసక్తిని రెట్టింపు చేస్తోంది.

## నాలోని కొత్తకోణాన్ని ఆవిష్కరించిన చిత్రం లవ్, మౌళి

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ సరికొత్త అవతార్‌లో నవదీప్‌గా 2.Oగా కనిపించబోతున్న చిత్రం లవ్,మౌళి. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంట్‌లో అందరిలోనూ సినిమా చూడాలనే ఆసక్తిని పెంచాయి. ఈ విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నీషియన్స్ కి అడ్డాగా మారిన సి స్పేస్ భాధ్యతలు తీసుకుంది. ఇటీవల సింగిల్ కట్ లేకుండా సెన్సారును పూర్తిచేసుకున్న ఈ చిత్రానికి సెన్సారు వారు 'ఏ' సర్టిఫికెట్‌ను అందజేశారు. కాగా నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 7న విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.

ఆడియన్స్‌కు థియేటర్‌కు ఎందుకు రావాలో అన్న ప్రశ్నకు ఈ చిత్రంలో సమాధానం దొరుకుతుంది. చిరపుంజి, మేఘాలయాలోని అందరమైన ప్రదేశాల్లో షూట్ చేసిన చిత్రమిది. ఈ కథ విన్నప్పుడు అక్కడే చేయాలని అనిపించింది. ఎన్నో వ్యయ ప్రయసాలతో చిత్రీకరణ చేశాం. ఈసినిమా ప్రొడక్షన్ ఎలా జరిగింది అనే దాని మీద ఓ సినిమా తీయ్యొచ్చు. మంచి బ్యూటిఫుల్ సినిమా తీశామనే నమ్మకం కలిగింది. ఇక సినిమా ఫలితం ఆడియన్స్ చేతిలో వుంది కథ వినగానే నచ్చిన సినిమా ఇది. నా పర్సనల్ లైఫ్‌లో నా ప్రేమకథలు, నా లవ్‌స్టోరీల్లో వున్న పాయింట్‌ను టచ్ చేశాం. ఈ కథ, ఈ



పాయింట్ కనెక్ట అయితే వాళ్ల పర్సనల్ లైఫ్‌లో ఎలాంటి మార్పులు వస్తాయో చూడాలని వుంది. ఈ 20 ఏళ్ల కెరీర్ తరువాత నాలో వున్న కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ చేసిన సినిమా ఇది. దర్శకుడు అవనీంద్ర మాట్లాడుతూ ఇందులో నేటి యువతరానికి కావాల్సిన అంశాలున్నాయి. ఈ చిత్రంలో అందరికి రిలేట్ అయ్యే అంశాలు, కనెక్ట్ అయ్యే అంశాలున్నాయి. ప్రేమలో వున్న వారి రిలేషన్స్ ఎలా వున్నాయి. నేటి యువతరం ప్రేమించి పెళ్లి చేసుకున్న బ్రేకప్‌లు అవుతున్నాయి. కాంప్రమైజ్ అయితే తప్ప రిలేషన్స్ నిలబడవా? అనే ప్రశ్నకు నాకు దొరికిన పరిష్కారాన్ని కూడా ఈ చిత్రంలో చూపెడుతున్నాం అన్నారు.



## హిట్ లిస్ట్ మే 31న

తమిళ డైరెక్టర్ విక్రమన్ కొడుకు విజయ్ కనిష్క హీరోగా సముద్రఖని, శరత్ కుమార్, గౌతమ్ వాసుదేవ మీనన్ ముఖ్యపాత్రలో నటించిన సినిమా హిట్ లిస్ట్. సూర్య కతిర్ కాకల్లార్, కే. కార్తికేయన్ దర్శకత్వంలో ఆర్. కె. సెల్యులాయిడ్స్ పై డైరెక్టర్ కె. ఎస్. రవికుమార్ గారు నిర్మిస్తున్న సినిమా. గతంలో ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమా పైన అంచనాలను పెంచగా. నేడు ఈ సినిమాకి సంబంధించిన టీజర్ వెర్సటైల్ హీరో సూర్య చేతుల మీదగా లాంచ్ చేశారు.

యాక్షన్, సస్పెన్స్, క్రైమ్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇటీవలే విడుదలై ఆడియన్స్ ని ఆకట్టుకుంటోంది. కాగా నేడు ఈ సినిమా సంబంధించిన ట్రైలర్ లాంచ్ మరియు ప్రీ రిలీజ్ ఈవెంట్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈవెంట్ కి ముఖ్య అతిథులుగా శ్రీ మురళీమోహన్ గారు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారు విచ్చేశారు. వీరితోపాటు నిర్మాత, దర్శకుడు కె. ఎస్. రవికుమార్ గారు, హీరో విజయ్ కనిష్క, దర్శకులు సూర్య కతిర్ కాకల్లార్, కే. కార్తికేయన్, తెలుగు రిలీజ్ నిర్మాతలు శ్రీనివాస్ గౌడ్ గారు మరియు బెక్కం రవీంద్ర గారు పాల్గొన్నారు.

## 'పరాక్రమం' సినిమా టీజర్ రిలీజ్

బి ఎస్ కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్ కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా "పరాక్రమం". శృతి సమన్వి, నాగ లక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు, అనిల్ కుమార్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



ఈ రోజు 'పరాక్రమం' సినిమా టీజర్ ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ కా దాస్ విశ్వక్ సేన్, దర్శకులు బుచ్చిబాబు, జ్ఞానసాగర్ ద్వారక, నిర్మాత ఎస్ కేఎన్ అతిథులుగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో దర్శకుడు బండి సరోజ్ కుమార్ మాట్లాడుతూ - నేను 2004లో జూనియర్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీకి వచ్చాను. చాలా మంది డైరెక్టర్స్ కు ఆడిషన్స్ ఇచ్చాను. వారికి నా యాక్టింగ్ అర్థం కాలేదు. నువ్వేంటి మాట్లాడినట్లు డైలాగ్స్ చెబుతున్నావ్ అనేవారు. నాకు ఇక్కడ సూట్ కాదని అర్థమైంది. నా యాక్టింగ్ తెలిసిన డైరెక్టర్ నేనే కావాలి అనుకుని దర్శకుడిగా మారాను. చిన్నప్పుడు టీవీలో చిరంజీవి గారిని చూశాకే నాకు సినిమా గురించి తెలిసింది. ఆ తర్వాత ఇళయరాజా, సిరివెన్నెల సీతారామశాస్త్రి, పీసీ శ్రీరామ్, శ్రీకర్ ప్రసాద్ ఇలాంటి వాళ్లంతా నన్ను ఇన్స్ పైర్ చేశారు. వీళ్లందరినీ స్ఫూర్తిగా తీసుకుని నాలోని సహజమైన ప్రతిభను మెరుగుపర్చుకుంటూ వచ్చాను.

## Vyrl సౌత్ రెండు కొత్త చార్ట్ బస్టర్స్‌ను ఆవిష్కరించింది

VYRL సౌత్ అనేది యూనివర్సల్ మ్యూజిక్ ఇండియా నుండి వచ్చిన ఒక ప్లాట్‌ఫాం, సౌత్ ఇండియాలో ఐపాప్ మ్యూజిక్ కల్చర్ ని పరిచయం చేసి, దానికంటూ ఒక బేస్ ఉండేలా కృషి చేస్తుంది. ఒరిజినల్ కంటెంట్ తో, అర్థ వంతమైన మ్యూజిక్ తో, క్లట్టర్ బ్రేకింగ్ స్లిక్ వీడియోస్ తో ఐపాప్ మ్యూజిక్ కోసం ఎదురు చూసే మ్యూజిక్ లవర్స్ అందరికీ ఏకైక డేస్టినేషన్ Vyrl సౌత్. ఈ లేబుల్ తన మొదటి రెండు సింగిల్స్ విడుదలతో తెలుగు సంగీత రంగంలో సంచలనాత్మక ప్రవేశం చేసింది. రెండు పాటలు సంగీత ప్రియుల హృదయాలను గెలిచి



ఇంటర్నెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి.

మొదటి సింగిల్, "ఓసెలియా," కి గణేష్ క్రోవ్విది, రిక్కీ బి మరియు ఫిరోజ్ ఇజ్రాయెల్ సంగీతం అందించగా, ఇటీవల టాలీవుడ్ సంచలనం కావ్య కళ్యాణ్ రామ్ నటించారు. ఈ మెలోడీ ట్రాక్ వేగంగా చార్ట్‌బస్టర్‌గా మారి, మెలోడీ సంగీత ప్రేమికులను లోతుగా ఆకట్టుకుంది.

ఈ విజయాన్ని పురస్కరించుకుని, Vyrl సౌత్ తన రెండవ సింగిల్, "సిన్నదాని సూపులే"ని విడుదల చేసింది. టెలివిజన్ సెన్సేషన్ శ్రీ సత్య మరియు వినోద్ కుమార్ ఎస్ నటించిన ఈ పాట అద్భుతమైన విషువల్స్ తో వినడానికి శ్రవణానందంగా ఉంది. ఈ పాటకి యాడిక్రీజ్ సంగీతం అందించడంతో పాటు, సిన్నదాని సుపులే సాంగ్ లో కనిపించారు కాదు, వీరితో పాటు సాకేత్ కొమండురి, దాసరి మేఘన నాయుడు కూడా ఈ పాటలో పెర్ఫార్మెన్స్ చేశారు. ఇప్పుడు ఈ పాట కూడా త్వరలో పెద్ద హిట్ గా మారబోతుంది.

## "రత్నమాల"పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతుంది : నటి అంజలి

**మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన ప్రముఖ నటి అంజలి.. చిత్ర విశేషాలను పంచుకున్నారు.**

**ట్రైలర్ చాలా బాగుంది. మీ పాత్ర మాస్ గా, కొత్తగా ఉంది?**

థాంక్యూ అండీ. ఈ పాత్ర చేయడం నాక్కూడా కొత్తగా ఉంది. ఇలాంటి పాత్ర చేయడం, ఈ తరహా సంభాషణలు నా నోటి నుంచి రావడం ఇదే మొదటిసారి. అసలు ఈ సంభాషణలు నిజంగా సినిమాలో ఉంచుతారా అనుకున్నాను. చిత్రీకరణ, డబ్బింగ్ సమయంలో కొత్త అనుభూతిని పొందాను.

**రత్నమాల పాత్ర కోసం ఎలాంటి హోం వర్క్ చేశారు?**

ఈ తరహా పాత్రలు నిజ జీవితంలో ఎక్కడో ఒక దగ్గర తారసపడతాయి. నేను అమ్మమ్మ గారింటికి వెళ్ళినప్పుడు చూశాను. దేనిని లెక్క చేయకుండా పైకి రఫ్ గా కనిపిస్తారు.. కానీ వాళ్ళ మనసు మాత్రం చాలా మంచిది. రత్నమాల పాత్రలోకి వెళ్ళడానికి కాస్త సమయం తీసుకున్నాను. లుక్స్ పరంగా, డైలాగ్ డెలివరీ పరంగా ఈ పాత్ర కోసం ఎంతో కష్టపడ్డాను.



**విశ్వక్ సేన్, మీరు పోటీపడి నటించారా?**

నిజంగానే మా పాత్రలు పోటాపోటీగానే అనిపిస్తాయి. సినిమాలో విశ్వక్ ఎంత గట్టిగా మాట్లాడతారో.. అంతకంటే గట్టిగా నేను మాట్లాడతాను. ట్రైలర్ లో గమనిస్తే మీకు ఆ విషయం అర్థమైపోతుంది. అయితే ఈ సినిమాలో హీరో, హీరోయిన్ లేదా ఫలానా పాత్ర అని కాకుండా.. అన్ని పాత్రలు బలంగా, కథలో కీలకంగా ఉంటాయి.

**కథానాయికగా కాకుండా మీరు ఈమధ్య ఎక్కువగా కీలక పాత్రలలో నటించడానికి కారణం?**

'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో నాది కీలక పాత్ర కాదు. కథానాయికలలో ఒక పాత్ర. 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' అనేది నా సినిమా, నేను ప్రధాన పాత్ర పోషించిన సినిమా. అలాగే 'గేమ్ చేంజర్' చిత్రంలో కూడా నాది కీలక పాత్ర కాదు. కథానాయికలలో ఒక పాత్ర.

**రామ్ చరణ్ గారితో 'గేమ్ చేంజర్' చేయడం ఎలా ఉంది?**

రామ్ చరణ్ గురించి ఇప్పటికే చాలా సందర్భాల్లో చెప్పాను. పాత్ర కోసం నూటికి నూరు శాతం న్యాయం చేయడానికి పరితపిస్తారు. ఆయన తన పాత్ర విషయంలోనే కాకుండా.. సినిమాలోని ఇతర పాత్రధారులకు కూడా అంతే సహకారం అందిస్తారు.

**ఈ సినిమాలో మీరు రత్నమాల పాత్ర చేయడానికి అంగీకరించడానికి ప్రధాన కారణం ఏంటి?**

పాత్రను మలిచిన తీరు చాలా బాగుంటుంది. కృష్ణ చైతన్య మొదటిసారి కలిసి ఈ కథ చెప్పినప్పుడు.. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేయడానికి కారణం ఏంటని అడిగాను. ఎందుకంటే నన్ను ఎక్కువగా అందరూ పక్కింటి అమ్మాయి తరహా పాత్రలలో చూడాలి అనుకుంటారు. కానీ ఈ పాత్ర పూర్తి భిన్నంగా ఉంటుంది. అయితే చైతన్య ఏమన్నారంటే.. నాకు అద్భుతంగా నటించే నటి కావాలి, అందుకే మీ దగ్గరకు వచ్చాను, మీరు ఈ పాత్రకు న్యాయం చేయగలరు అన్నారు. ఆయన ఏ నమ్మకంతో చెప్పారో తెలియదు కానీ.. ఇంత మంచి పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉంది. ఎప్పుడూ ఒకే తరహా పాత్రలు పోషించడం నాకు నచ్చదు. ఈ పాత్రలోని వైవిధ్యమే నన్ను ఈ సినిమా చేయడానికి అంగీకరించేలా చేసింది.

**ఈ సినిమాలో విశ్వక్ సేన్ పాత్రతో మీ బంధం ఎలా ఉండబోతుంది?**

మా పాత్రల బంధం స్వీట్ గా ఉంటుంది. మా పాత్రల పేర్లు కూడా ఒకేలా ఉంటాయి. ఆయన రత్నాకర్, నేను రత్నమాల. ఇద్దరినీ రత్న అని పిలుస్తారు. నా ఆహార్యం, నేను పలికే సంభాషణలు కొత్తగా ఉంటాయి. మనసులో ఏది అనుకుంటే అది బయటకు చెప్పే పాత్ర. రత్నమాల నా సినీ కెరీర్ లో గుర్తుండిపోయే పాత్ర అవుతుంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144